

	గరిష్ఠం	కనిష్ఠం
ఖమ్మం	36	26
భద్రాద్రి	32	18

వర్షాకాలం వచ్చిందంటే గోదావరి నదీ పరివాహక ప్రాంత ప్రజలకు నిద్ర పట్టదు. ఎప్పుడు గోదావరి ఉప్పొంగుతుందోనని బిక్కు బిక్కుమంటూ కాలం గడుపుతారు. ముఖ్యంగా జూలై, ఆగస్టు నెలల్లో గోదావరి ఉగ్రరూపం చూపుతుండడంతో భద్రాద్రి ఏజెన్సీవాసులను ఆ భయం వెంటాడుతోంది. గతేడాది జూలైలోనూ గోదావరి నీటిమట్టం భారీగా పెరగడంతో జనజీవనం అస్తవ్యస్తమైంది. గోదావరికి ఉప నదులైన ప్రాణహిత, ఇంద్రావతి, శబరి నదుల నుంచి వరద నీరు వచ్చి చేరడంతో గోదావరి మరింత ఉగ్రరూపం దాల్చి ప్రవహిస్తూ ఉంటుంది. 2022 జూలై 16న భద్రాచలం వద్ద నమోదైన 71.3 అడుగులు నీటి మట్టంతో భద్రాచలం రెవెన్యూ డివిజన్ వాసులకు వారం రోజుల పాటు కంటిమీద నిద్ర లేకుండా పోయింది. అలాగే 2023 జూలై 30న 51.6 అడుగులకు చేరుకుని రెండు రోజుల పాటు 50 అడుగుల వద్దే నిలిచి వరద బాధితులను తీవ్ర భయాందోళనకు గురి చేసింది. ఈ నేపథ్యంలో మరోసారి జూలై వచ్చేసింది. దీంతో నదీ పరివాహక ప్రాంతంలోని ఏజెన్సీవాసులు ఈ ఏడాది వరదల తీరు ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. వరదలను ఎదుర్కొనేందుకు ఇటీవల రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు ప్రత్యేక సమీక్ష నిర్వహించి కార్యాచరణకు దిశ నిర్దేశం చేశారు.



జూలై వచ్చింది..

జరభద్రం

వర్షాకాలం.. గోదావరి పరివాహకానికి వరదల భయం

- గతేడాది 56.1అడుగులకు చేరిన గోదావరి నీటిమట్టం
- ఆరున్నర దశాబ్దాల్లో 13సార్లు తొలిప్రమాద హెచ్చరిక దాటిన వరద
- అప్రమత్తంగా ఉంటేనే గండం గట్టెక్కేది

భద్రాచలం, జూన్ 30: గత ఆరున్నర దశాబ్దాల్లో గోదావరి ఉధృతిని పరిశీలిస్తే ఇప్పటివరకు 13సార్లు తొలి ప్రమాద హెచ్చరికను దాటింది. జూలైలో గోదావరి 13 సార్లు తొలి ప్రమాద హెచ్చరికను దాటడమే కాకుండా ఇందులో ఐదుసార్లు తుది ప్రమాద హెచ్చరికను (53 అడుగులు)సైతం దాటడం గమనార్హం. 1972 జూలై 6న 44.3 అడుగుల గోదావరి నీటిమట్టం నమోదైంది. 1976 జూలై 22న 63.9 అడుగులు, 1988 జూలై 29న 54.3, 2003 జూలై 27న 45.8, 2008 జూలై 6న 47.3, 2013 జూలై 19న 57, 2013 జూలై 24 56.7, 2016 జూలై 12న 52.4 అడుగుల నీటిమట్టం నమోదైంది. 2022 జూలై 16న 71.3 అడుగులు, 2023 జూలై 30న 56.1 అడుగుల నీటిమట్టం నమోదైంది.

వాట్సప్ గ్రూప్ నిర్వహణపై దృష్టి పెట్టాలి

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో త్వరితగతిన సమాచారం సేకరించేందుకు జిల్లా యంత్రాంగం గతంలో వాట్సప్ గ్రూపును ఏర్పాటు చేసింది. అయితే ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సమాచారం వేగవంతంగా తెలుసుకునేందుకు ఈ వాట్సప్ గ్రూపు నిర్వహణపై అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో దృష్టిసారించాలి. ఇందులో జిల్లా, డివిజన్, మండలస్థాయి అధికార యంత్రాంగానికి చెందిన అధికారగణం తమ పరిధిలోని సమాచారాన్ని ఎప్పటికప్పుడు త్వరితగతిన సేకరించి వాట్సప్ గ్రూపుల్లో పొందుపర్చాల్సి ఉంది. ఈ పద్ధతికి ఐదేళ్ల క్రితం శ్రీకారం చుట్టారు. దీని ద్వారా త్వరితగతిన సమాచారం అందరికి చేరే అవకాశం ఉంటుంది. ఇదే విధంగా భద్రాచలం సబ్‌కలెక్టర్ కార్యాలయం, కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 24 గంటలు పనిచేసేలా కంట్రోల్ రూంలు ఏర్పాటు చేయాల్సి ఉంది.

ఆ రెండు శాఖల సమాచారమే కీలకం

వరదల సమయంలో గోదావరి వరద ఉధృతిని అంచనా వేయాలన్నా, తెలుసుకోవాలన్నా కేంద్రజల సంఘం(సీడబ్ల్యూసీ), నీటిపారుదల శాఖలదే కీలక బాధ్యత.. వరదల సమయంలో సీడబ్ల్యూసీ, నీటిపారుదల శాఖలకు చెందిన సిబ్బంది 24 గంటలు పనుల్లో నిమగ్నమవుతారు. ఈ సమయంలో వారు ప్రతి గంటకు వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ హైదరాబాద్‌లోని అధికారులకు సమాచారం చేరవేస్తూ ఉంటారు. భద్రాచలం వద్ద గోదావరి వరద మొదటి ప్రమాద హెచ్చరికకు చేరువవుతున్న సమయంలో జిల్లా అధికార యంత్రాంగానికి సమాచారం సత్వరమే అందజేస్తూ ఉంటారు. జిల్లా కలెక్టరర్‌కు సమాచారం ఎప్పటికప్పుడు ఇస్తూ పరిస్థితికి అనుగుణంగా ఏర్పాట్లు చేసేందుకు దోహదపడుతుంటారు. వర్షాకాలం సమయంలో ఏ ప్రాంతంలో ఎంత వర్షపాతం నమోదైంది. ఏ ప్రాజెక్ట్ నుంచి ఎంత నీరు విడుదలైంది?, ప్రస్తుత నీటిమట్టం ఎంత?, ఎంత వచ్చే అవకాశం ఉంది? అనే ముందస్తు అంచనాలను అందిస్తూ సీడబ్ల్యూసీ వరదల సమయంలో ఎంతో చురుగ్గా వ్యవహరిస్తోంది. వారి అంచనాలను ఆధారంగానే జిల్లా అధికార యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమవుతూ ఉంటుంది. ఈ క్రమంలో ఇందుకు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తూ ఉంటారు.


ఇరు జిల్లాల్లో భారీ వర్షం

- రోజంతా ముసురుతో స్తంభించిన జనజీవనం
- తిరుమలాయపాలెంలో అత్యధికంగా 7.2 సెం.మీ

ఖమ్మంకార్పొరేషన్/కొత్తగూడెం, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆదివారం పలుప్రాంతాల్లో భారీవర్షం కురిసింది. ఇరు జిల్లాలో రోజంతా ముసురుప ట్టడంతో జనం ఇళ్లకే పరిమి తమయ్యారు. అత్యధికంగా ఖమ్మం జిల్లా తిరుమలాయ పాలెంలో 7.2సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లాలో శనివారం నుంచి ఆది వారం వరకు జిల్లాలో సగటున 3.2 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. వేంసూరులో 5.1సెం.మీ, ఖమ్మంరూరల్ 4.6సెం.మీ, కూసుమంచి 4.3సెం.మీ, బోనకల్ 3.9సెం.మీ, చింతకానిలో 3.5, ఖమ్మం అర్బన్ 3.6, వైరాలో 3.4, ఎర్రుపాలెంలో 3.2, కొణిజర్లలో 3సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. పెనుబల్లి, తల్లాడ, ముదిగొండ, మధిరలో 2.5సెం.మీ వర్షపాతం నమోదైంది. సింగరేణి, కామేపల్లి, రఘునాథపాలెం, ఏన్కూరు, కల్లూరు, సత్తుపల్లి తదితర ప్రాంతాల్లోనూ వర్షం కురిసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనూ రోజంతా వర్షం కురిసింది. మణుగూరు, ఇల్లెందు, కొత్తగూడెం సింగరేణి ప్రాంతాల్లో భారీ వర్షంతో సింగరేణి ఓపెన్‌కాస్టు గనుల్లో వర్షపునీరు నిలిచిపోవడంతో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. జిల్లా వ్యాప్తంగా గత రెండురోజులుగా కురుస్తున్న వర్షలతో ఇల్లెందు, మణుగూరు, కొత్తగూడెం, సత్తుపల్లి ప్రాంతాల్లో ఉత్పత్తి నిలిచిపోయింది. జిల్లా వ్యాప్తంగా సుమారు 50వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. జిల్లా వ్యాప్తంగా కురిసిన వర్షాలతో పలు ప్రాంతాల్లో ఉన్న చెరువులు, వాగులు, వంకలకు నీరు చేరింది. కిన్నెరసాని ప్రాజెక్టుకు నీరు చేరుతోంది. ములకలపల్లి నుంచి అన్నపురెడ్డిపల్లి గ్రామానికి పాములేరువాగుపై డైవర్షన్ రోడ్డు వరదనీటితో కొట్టుకపోవడంతో ఆ రెండు మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి.



ములకలపల్లి నుంచి అన్నపురెడ్డిపల్లి గ్రామానికి వెళ్లే మార్గంలో పాములేరువాగుపై కొట్టుకుపోయిన కల్వర్టు



కిన్నెరసాని జలాశయానికి జలకళ

రాష్ట్ర సమగ్రాభివృద్ధే

ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- సంపదను సృష్టించి ప్రజలకు పంచుతాం
- మహిళలను మహారాణులుగా తీర్చిదిద్దుతాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- మధిర నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



చిలుకూరు-దొడ్డదేవరపాడు బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన భట్టి

మధిరరూరల్/చింకాని, జూన్ 30: రాష్ట్ర సమగ్రాభివృద్ధే ప్రజాప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్‌శాఖ మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. మధిర నియోజకవర్గంలో ఆదివారం పర్యటించిన ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. మధిర మండలం వంగవీడు, చిలుకూరు, మర్లపాడు, మాటూరు గ్రామాల్లో పర్యటించిన భట్టి వంగవీడు నుంచి బోనకల్, ఆళ్లపాడు మీదుగా రూ.30కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. చిలుకూరు-దొడ్డదేవరపాడు గ్రామాల మధ్య రూ.2.85కోట్లతో నిర్మించనున్న బీటీరోడ్డుకు, చిలుకూరులో శివాలయం వరకు రూ.70లక్షలతో నిర్మించనున్న బీటీరోడ్డు, మర్లపాడు-పెనుగొలను మధ్య రూ.2.75కోట్లతో నిర్మించనున్న బీటీరోడ్డు, మాటూరు-ముస్లిం కాలనీ మధ్య రూ.ఐదుకోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు. ఆయా గ్రామాల్లో పర్యటించిన డిప్యూటీ సీఎం భట్టికి ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన గ్యారెంటీలను తమ ప్రభుత్వం అమలుచేస్తుందని భరోసా ఇచ్చారు. రాష్ట్ర సంపద ప్రజలకే చెందాలని తమ ప్రభుత్వం ఈ గ్యారెంటీలను తీసుకువచ్చిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో దశాబ్దకాలంలో అప్పులపాలైన తెలంగాణను ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కిస్తున్నామని తెలిపారు. ప్రజాప్రభుత్వంలో మహిళలను మహరాణులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. తెలంగాణలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేయబోతున్న మీ-సేవ సెంటర్ల నిర్వహణ కూడా మహిళలకు అప్పజెపుతామన్నారు. మహిళల స్వావలంబన కోసం తమ ప్రభుత్వం మహిళా సహాయక సంఘాలను ప్రోత్సహిస్తోందని వివరించారు. కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, ఎంపీపీ మెండెం లలిత, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, నాయకులు అయిలూరి సత్యనారాయణరెడ్డి, తూమాటి నవీన్‌రెడ్డి, వంశీ, పారుపల్లి విజయ్ పాల్గొన్నారు.

చింతకాని మండల పరిధిలోని గాంధీనగర్‌లో రూ.1.7కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సూర్యాపేట-దేవరపల్లి జాతీయ రహదారికి ఖమ్మం-బోనకల్ రోడ్డు వద్ద ఎంట్రీ ఇవ్వాలని పలువురు భట్టి విక్రమార్కకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు అంబటి వెంకటేశ్వర్లు, మడిపల్లి భాస్కర్, కన్నెబోయిన గోపి, బందెల నాగార్జున, కొప్పుల గోవిందరావు, ఓర్సు వీరభద్రం, ఇనుకుళ్ల సూరారెడ్డి పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న మంత్రులు

- పద్మశ్రీ సకిని రామచంద్రయ్య కుటుంబానికి ఇంటి స్థలం మంజూరు
- ధ్రువపత్రం అందించిన కలెక్టర్ జితేష్ వి.పాటిల్
- కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు



ధ్రువపత్రాన్ని చూపుతున్న సకిని కుటుంబసభ్యులు

మణుగూరు, జూన్ 30: అనారోగ్య సమస్యలతో ఇటీవల మృతిచెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని కూనవరం గ్రామానికి చెందిన సకిని రామచంద్రయ్య కుటుంబానికి ప్రభుత్వం నుంచి అందాల్సిన ఇంటి స్థలాన్ని ఆదివారం భద్రాద్రి కలెక్టర్ అందించారు. ఇటీవల సకిని రామచంద్రయ్య కుటుంబసభ్యులను మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క తదితరులు పరామర్శించిన సందర్భంలో తమకు గత ప్రభుత్వం కొత్తగూడెంలో ఇంటి స్థలం, రూ.కోటి పురస్కారం అందిస్తామని హామీ ఇచ్చిందని, అది నేటి వరకు తమకు అందలేదని రామచంద్రయ్య కుమారుడు సకిని బాబూరావు మంత్రులు, ఎమ్మెల్యేలకు తెలిపారు. దాంతో స్పందించిన మంత్రులు తుమ్మల, పొంగులేటి బాధిత కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చి భద్రాద్రి కలెక్టర్ జితేష్ వి.పాటిల్‌తో ఇంటి స్థలం విషయంపై ఫోన్‌లో మాట్లాడారు. మంత్రుల ఆదేశాల మేరకు కలెక్టర్ సకిని రామచంద్రయ్య కుటుంబానికి కొత్తగూడెంలో 462 చదరపు గజాల ఇంటిస్థలాన్ని మంజూరు చేస్తూ స్థలం హద్దులతో కూడిన ధ్రువపత్రాలను సకిని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇచ్చినమాట ప్రకారం మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు తమకు సహాయం అందించినందుకు తన కుటుంబ సభ్యుల తరుపున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గత ప్రభుత్వం ప్రకటించిన రూ.కోటి పురస్కారాన్ని కూడా అందేలా మంత్రులు సహకరించాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రామచంద్రయ్య భార్య బాపనమ్మ, కుమారుడు, కుమార్తెలు ఉన్నారు.

ఎన్నాళ్లిలా..?

- బదిలీల కోసం ఎక్సైజ్ కానిస్టేబుళ్ల ఎదురు చూపు
- ఏడేళ్లుగా ఏజెన్సీలోనే విధులు
- మైదానప్రాంతంలో పిల్లల చదువులు

6

బాల్యానికి భరోసా

- నేటినుంచి ఆపరేషన్ ముస్కాన్
- పనినుంచి విముక్తి కలిగించడమే లక్ష్యం
- గత ఐదు విడతల్లో 3,562 మంది బాలలకు స్వేచ్ఛ



కాలిపోయిన మొదటి యూనిట్ జనరేట్ ట్రాన్స్‌ఫార్మర్

మరమ్మతులకు రెండు నెలలు

- అప్పటి వరకు యూనిట్-1 బ్రేక్
- పిడుగు వల్లే బీటీపీఎస్‌లో ప్రమాదం
- ట్రాన్స్‌ఫార్మర్ పూర్తిగా పాడైతే రూ.25కోట్లు నష్టం
- నష్టాన్ని అంచనా వేస్తున్నాం: డైరెక్టర్ లక్ష్మయ్య

6

స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి

- పార్టీని మరింత బలోపేతం చేస్తాం
- భవిష్యత్ కార్యాచరణపై కసరత్తు
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు
- ముగిసిన సీపీఐ రాష్ట్ర సమితి సమావేశాలు



మాట్లాడుతున్న కూనంనేని

ఖమ్మం, జూన్ 30 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఖమ్మం కేంద్రంగా మూడురోజులపాటు నిర్వహించిన సీపీఐ రాష్ట్రసమితి సమావేశాలు ఆదివారం ముగిశాయి. ఈ సమావేశాలకు సీపీఐ జాతీ కార్యదర్శులు కె.నారాయణ, అజీజ్‌పాషాతోపాటు రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, చాడా వెంకటరెడ్డి తదితర ముఖ్యనేతలు, ఆయా జిల్లా కమిటీలు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు హాజరయ్యారు. మూడు రోజులపాటు జరిగిన సమావేశాల్లో లోక్‌సభ ఎన్నికల ఫలితాలు దేశ, రాష్ట్ర రాజకీయాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఇండియా కూటమి బలపడడం, బీజేపీకి సొంతంగా బలం తగ్గడం, ఎన్డీయే కూటమి పార్టీలతో అధికారంలోకి రావడంపై రాష్ట్ర సమితి సమావేశాలు శుభపరిణామంగా భావిస్తూ రాష్ట్రంలో కూడా బలమైన శక్తిగా పార్టీని రూపుదిద్దేందుకు సీపీఐ దృష్టిసారించింది. అలాగే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఖమ్మం, నల్లగొండ వంటి జిల్లాల్లో కాంగ్రెస్ పొత్తులో మెజారిటీ స్థానాల్లో పోటీచేయాలని, పొత్తు కుదరని పక్షంలో కలిసి వచ్చే లౌకిక పార్టీలతో సిద్ధం కావాలని సమావేశం నిర్ణయించింది. దీనికి తోడు రాష్ట్రంలో కాంగ్రెస్‌కు మిత్రపక్షంగా ఉంటూనే ప్రజాసమస్యలపై పోరాటాలు చేయాలని సింగరేణి సంస్థను కాపాడుకునేందుకు బొగ్గుగనులు సింగరేణికి కేటాయించాలని కోరుతూ బొగ్గుగనుల ప్రాంతాల్లో ఆందోళనలు చేపట్టాలని ఆగస్టు 1న కలెక్టరేట్లను దిగ్బంధం చేయాలని కూడా సమావేశాల్లో నిర్ణయించారు. అలాగే ప్రజాసమస్యలపైనా పోరాటాలు సాగిస్తూనే రాష్ట్రంలో మరికొన్ని అసెంబ్లీ నియోజకవర్గాలను ఎన్నిక చేసుకుని అక్కడ పార్టీని బలోపేతం చేసి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి సిద్ధం కావాలని సమావేశం నిర్ణయించింది. మూడురోజుల సమావేశాల అనంతరం నిర్ణయాలను, భవిష్యత్ కార్యాచరణను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మరికొన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ సీపీఐని బలోపేతం చేసి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసేలా పార్టీని తీర్చిదిద్దుతామన్నారు.

రాష్ట్రంలో బలమైన ప్రత్యామ్నాయ పార్టీగా ఎదుగుతామని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు కుదరకపోతే కలిసొచ్చే లౌకిక పార్టీలతో కలిసి పోటీచేస్తామని ప్రకటించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ మరింత విశాల దృక్పథంతో పనిచేసి ఉంటే ఇండియా కూటమి మరింత బలపడి అధికారంలోకి వచ్చి ఉండేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కి భారీ మెజారిటీలు రావడంలో కమ్యూనిస్టుల మద్దతు కీలకమైందన్నారు.

బాల్యానికి భరోసా



- నేటి నుంచి ఆపరేషన్ ముస్కాన్
- పనినుంచి విముక్తి కలిగించటమే ఆపరేషన్ ముస్కాన్ లక్ష్యం
- గత ఐదు విడతల్లో 3,562 మంది బాలలకు స్వేచ్ఛ

ఖమ్మం ఖానాపురంహవేలి, జూన్ 30: ప్రతీ సంవత్సరం నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్ ఆ ఏడాది జూలై 1 నుంచి 31 వరకు ఖమ్మం జిల్లాలో నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి శనివారం జిల్లా అధికారులు ప్రణాళికలు సిద్ధంచేశారు. బాల్యానికి విముక్తి కలిగించటం ఆపరేషన్ ముస్కాన్, స్మైల్ లక్ష్యాలు. గత ఐదు సంవత్సరాలుగా నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్, స్మైల్ కార్యక్రమాలలో మొత్తం 3,562 మందిని గుర్తించారు. వీరిలో 2,769 మంది బాలురు కాగా 793 మంది బాలికలు ఉన్నారు. వీరిలో కొందరిని తల్లితండ్రులకు అప్పగించగా మిగిలిన వాళ్లలో కొంత మందిని ఇతర జిల్లాలు, రాష్ట్రాల పిల్లలను వారి వారి ప్రాంతాలకు కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. బడికి దూరమైన, బంధీగా మారుతున్న బాల్యానికి విముక్తి కల్పించి స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. యేటా చేపడుతున్న ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. జిల్లాలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, బడిబయట పిల్లలు లేకుండా చేయడం, వీధి బాలలు లేకుండా చేయడం, పరిశ్రమల్లో బాల్యాన్ని బంధించకుండా చేయడం, భిక్షాటన చేసే బాలలు లేకుండా చూడడం వంటి లక్ష్యాలతో ప్రభుత్వం కార్యాచరణను రూపొందించింది. దీనిలో భాగంగానే మహిళా, శిశు సంక్షేమ, పోలీసులు, కార్మిక, శిశు సంరక్షణ శాఖలకు చెందిన అధికారులతో కూడిన కమిటీల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం తనిఖీలు నిర్వహిసున్నారు. ఆపరేషన్ ముస్కాన్ కింద జూలైలో బృందాలుగా ఏర్పడి జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించారు.

బాలకార్మికులను పనిలో పెట్టుకుంటే కేసులు, జరిమానా

దుకాణాలు, వ్యాపార సముదాయాలు, హోటళ్లు, ఇతర సంస్థలు, పరిశ్రమల్లో పిల్లలను పనిలో పెట్టుకోకుండా బాల కార్మిక నిరోధక చట్టాన్ని అమలు చేస్తున్నాం. పిల్లలను పనిలో పెట్టుకుంటే బాలకార్మిక చట్టం కింద యజమానులకు రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు జరిమానాలు విధిస్తాం. ఈ దాడుల్లో పట్టుకున్న వారిని పాఠశాలలలో చేర్పించడంతో పాటు వారి తల్లిదండ్రుకు అప్పగించటం జరుగుతుంది. బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే జువైనల్ జస్టిస్ యాక్ట్ 2015 సెక్షన్ 57 ప్రకారం కేసులు నమోదు చేస్తాం. తల్లిదండ్రులు సైతం తమ పిల్లలను పాఠశాలలకు తప్పనిసరిగా పంపించాలి. బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరం, బాల్య వివాహం చేసే వధూవరుల తల్లిదండ్రులపైనే కాకుండా ఇందుకు ప్రోత్సహించిన వారిపైనా కేసులు నమోదు చేస్తాం.

రాంగోపాల్‌రెడ్డి, జిల్లా మహిళ, శిశు సంక్షేమ శాఖ అధికారి, ఖమ్మం

ముస్కాన్-10 పటిష్ఠంగా అమలు

అనాథ పిల్లలను, బాలకార్మికులను గుర్తించేందుకు ఏడాదికి రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ పేరుతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. బాల బాలికలను వెట్టి నుంచి విముక్తి కల్పిచడంతో పాటు వారికి అక్షరజ్ఞానం కల్పించేలా చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తప్పిపోయిన చిన్నారులు, వీధిబాలలు, బాల కార్మికులు, భిక్షాటన చేస్తున్న చిన్నారులు, మానవ అక్రమ రవాణాకు గురైన చిన్నారుల జాడ కనిపెట్టేందుకు ఏటా ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాలు సత్ఫలితాలునిస్తున్నాయి. ఏటా రెండుసార్లు అన్ని ప్రాంతాల్లో పర్యటించి, తనిఖీలు చేసి పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు గుర్తించి, పునరావాసం కల్పించడంతో పాటు పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. జనవరి 1 నుంచి 31 వరకు ఆపరేషన్ స్మైల్ పేరుతో, జూలై 1 నుంచి 31 వరకు ఆపరేషన్ ముస్కాన్ పేరుతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. ఎవరైనా బాలబాలికలను పనిలో పెట్టుకుటే 1098 టోల్ ఫ్రీకి సమాచారం అందించాలని అధికారులు కోరుతున్నారు. బాలల సంరక్షణ అధికారుల ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించనున్నారు. ఆపరేషన్ ముస్కాన్ ద్వారా 57 మంది బాలబాలికల గుర్తింపు, ఖమ్మం జిల్లాలో 2023 జూలై ఒకటో తేదీ నుంచి 31వరకు నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో 73 మందిని గుర్తించారు . జిల్లా వ్యాప్తంగా మూడు డివిజన్లలో ఆయా శాఖల అధికారులతో కలిసి మూడు బృందాలతో తనిఖీలు నిర్వహించారు. 64 మంది బాలురు, 9 మంది బాలికలును ఆపరేషన్ ముస్కాన్ ద్వారా గుర్తించారు.

మొలకెత్తని మక్క

- విత్తి 10 రోజులైనా అంకురాలు రాని వైనం
- లబోదిబోమంటున్న రైతులు
- ఆదుకోవాలని వేడుకోలు

ఆళ్లపల్లి, జూన్ 30: ఆళ్లపల్లి మండలంలో నకిలీ విత్తనాల వ్యాపారుల చేతుల్లో కొందరు రైతులు నష్టపోయారు. విత్తనాలు భూమిలో వేసి 10 రోజులు అవుతున్నా నేటికి మొలకలు రాకపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. ఆళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన కుంట వెంకట్రాములు, కొమ్మ శ్రీను, కండే రాములు ఇటీవల ఇల్లెందులో ఓ ప్రైవేట్ విత్తన దుకాణంలో మొక్కజొన్న విత్తనాలను కొనుగోలు చేశారు.

ముగ్గురు రైతులు కలిసి సుమారు 12ఎకరాల్లో మొక్కజొన్న విత్తనాలను యంత్రాల ద్వారా అడుగు దూరంలో విత్తుకున్నారు. ఎనిమిది రోజులు పూర్తి అయిన వేసిన పంటలో సుమారు 40శాతం మొలకలు పైకి రాకపోవడంతో విషయాన్ని సంబంధిత వ్యాపారికి తెలియపరచగా మరో రెండు రోజులు చూడండి అంటూ ఉచిత సలహా ఇచ్చారు.

10 రోజులు అయిన మొలకలు రాకపోవడంతో, రైతులు అకుంరాలు రాకపోవడానికి కారణం ఏంటని వెతికారు. గింజలు మొత్తబడి, పిండిలా మారాయని, తమకు ఇచ్చిన మక్కవిత్తన ప్యాకెట్లలో 40 శాతానికి పైగా నకిలీ విత్తనాలు అంటగట్టారని రైతులు ఆరోపించారు. విషయాన్ని మరోసారి వ్యాపారికి గుర్తి చేస్తే ఓ వ్యక్తిని పంపించగా వారు తమదేం లేదని, కంపెనీదే బాధ్యత అని, తమకు ఎటువంటి సంబందం లేదని తెలిపారని రైతులు అన్నారు. జిల్లా అధికారులు జరిగిన నష్టాన్ని పరిశీలించి తమకు న్యాయం చేయలని కోరారు. ఈ విషయమై సంబంధిత వ్యాపారిని వివరణ కోరేందుకు ఫోన్లో ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.



మొలకెత్తని మొక్కజొన్న విత్తనాలను చూపిస్తున్న రైతులు

డిగ్రీ ప్రవేశాలకు రేపు ఆఖరు

సత్తుపల్లిరూరల్, జూన్30: డిగ్రీ కళాశాలలో ప్రవేశం కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) 3వ దశ రిజిస్ట్రేషన్లకు ఈనెల 2వ తేదీ ఆఖరని జేవీఆర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. విజయకుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ కోర్సులకు వెబ్ ఆప్షన్లు ఆ మరుసటి రోజు వరకు ఇవ్వవచ్చని, ప్రవేశ రుసుము రూ.400కాగా 6న 3వ దశ సీట్ల కేటాయింపు జరుగుతుందని చెప్పారు. ఆధార్ అనుసంధానం చేసిన స్మార్ట్‌ఫోన్ ఉంటే రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునని, టీ-యాప్ పోలీయో, మొబైల్ యాప్, మీ సేవా ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునన్నారు.

రేపు భద్రాద్రి జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపికలు

చుంచుపల్లి, జూన్30: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపికలు మంగళవారం కొత్తగూడెం ప్రకాశం మైదానంలో ఉదయం 8గంటలకు నిర్వహిస్తున్నట్లు డీవైఎస్‌వో కె.సంజీవ్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయిలో ప్రతిభ చూపి ఎంపికైన బాల, బాలికలు ఈ పోటీలకు హాజరు కావాలన్నారు. ఈ పోటీలో అభ్యర్థులు ఆధార్ ఒరిజినల్, స్టడీ, పుట్టిన తేదీ ధృవపత్రం, మూడవ తరగతి చదువుకున్న మార్కుల జాబితా, కుల ధృవీకరణ, పది పాస్ పోర్ట్ సైజు ఫోటోలు తీసుకొని రావాలన్నారు.

మరమ్మతులకు
రెండు నెలలు

- అప్పటి వరకు యూనిట్-1 బ్రేక్

మణుగూరురూరల్, జూన్ 30: భద్రాద్రి కొత్తగూడెం మణుగూరులోని భద్రాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టులో శనివారం పిడుగు పాటుకు గురై కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌ను పునరుద్దరించాలంటే రెండు నెలల సమయం పట్టే అవకాశం ఉందని అధికారవర్గాలు పేర్కొంటున్నాయి. అప్పటి వరకు ప్లాంట్‌లోని యూనిట్-1లో 270 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోనుంది. ఇక్కడ ఉత్తత్తి అయిన విద్యుత్‌ను జనరేట్ ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా గ్రిడ్‌కు అనుసంధానం చేసి సరఫరా చే స్తారు. కాగా పిడుగుపడడంతో ట్రాన్స్ పార్మర్‌కు సంబంధించి బుష్‌లు పేలిపోయి తునాతునకలయ్యాయి. దీంతో దట్టంగా మంటలు వ్యాప్తి చెందాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానిక ఓఅండ్ ఎం కార్మికులు సమయస్ఫూర్తితో వ్యవహరించి సాహసోపేతంగా మంటలను అదుపు చేశారు. లేదంటే పరిసరాల్లో ఉన్న ఇతర సామగ్రికి మంటలు వ్యాపించి పెను ప్రమాదం జరిగి ఉండేది.

నష్టాన్ని అంచనా వేస్తున్నాం

భద్రాద్రి థర్మల్ పవర్‌స్టేషన్‌లో శనివారం రాత్రి సంభవించిన అగ్నిప్రమాదానికి పిడుగుపాటే కారణమని నిర్ధారించినట్లు థర్మల్ డైరక్టర్ లక్ష్మయ్య తెలిపారు. ఈ ప్రమాదంలో జనరేట్ ట్రాన్స్‌ఫార్మర్ ఎంతవరకు దెబ్బతిన్నదన్న విషయంపై ప్రాథమికంగా వివరాలు సేకరిస్తున్నాం. ఈ ట్రాన్స్‌పార్మర్‌కు ఇన్సురెన్స్ ఉన్న నేపథ్యంలో సంబంధిత బీహెచ్‌ఈఎల్ కంపెనీకి చెందిన ఇంజనీర్లు మంగళవారం మణుగూరు చేరుకుంటారని, వారి పరిశీలన అనంతరం ట్రాన్స్‌పార్మర్ ఎంత మేరకు పిడుగుపాటుకు దెబ్బతిన్నదన్న విషయం బహిర్గతం అవుతుందన్నారు. ఇంటర్నల్ వ్యవస్థ కాలిపోయి ఉంటే సుమారు రూ.25కోట్ల నష్టం వాటిల్లుతుందని డైరక్టర్ తెలిపారు.

అధికారులతో సమీక్ష నిర్వహించిన డైరెక్టర్

బీటీపీఎస్‌లో పిడుగు ప్రమాదంపై డైరక్టర్ లక్ష్మయ్య, జనరేషన్ విద్యుత్ సౌదా సీఈ రత్నాకర్ తదితరులు బీటీపీఎస్ సీఈ బిచ్చన్న ఇతర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో సేఫ్టీ డీఈ శ్రీనివాసరావు స్టేజీవన్ ఎస్ఈ దేవప్రసాద్. ఎస్ఈ రమేష్‌బాబు, కోల్‌ప్లాంట్ ఎస్ఈ సూర్యనారాయణ, సివిల్ ఎస్ఈ ఎంవీ రమణమూర్తి, స్టేజీ-1 డీఈ ఎలక్ట్రికల్ ఎం. వెంకటేశ్వర్లు, స్టేజ్ -2 డీఈ ఎలక్ట్రికల్ ఏఎల్ మార్టిన్ తదిరులు పాల్గొన్నారు.

సర్కారు బడుల్లో
సాగని చదువులు..

- హైస్కూల్ తరగతులకు ఉపాధ్యాయుల కొరత
- బదిలీలపై వెళ్లిన టీచర్లు
- కొత్తగా చార్జి తీసుకోని సబ్జెక్టు నిపుణులు
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు
- పట్టించుకోని ఉన్నత అధికారులు

కరకగూడెం, జూన్ 30: ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని అధికారులు చెబుతున్న మాటాలు ఆచారణలో సాధ్యం కావడం లేదు. ప్రభుత్వ పాఠశాలలో కీలకమైన తరగతులకు ఉపాధ్యాయులను అధికారులు నియమించక పోవడంతో విద్యార్థుల చదువులు సాగడం లేదు. గత సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వం పలు ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ తరగతులను ప్రారంభించింది. ఇటీవల ప్రభుత్వం ఉపాధ్యాయులను బదిలీలు చేయడంతో మండలంలోని ఉపాధ్యాయులు బదిలీలపై వెళ్లారు.

కాని ఉన్నత అధికారులు బదిలీలపై వెళ్లిన పాఠశాలలో మాత్రం భర్తీ చేయడం మరిచారు. దాంతో ఉపాధ్యాయులు లేక తరగతులు చదవక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులు నియమించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఉపాధ్యాయుల కొరతతో సాగని చదువులు..

కరకగూడెం మండలంలో 46 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. ఇందులో 40 ప్రాథమిక పాఠశాలలు, మూడు జిల్లా పరిషత్, ఒక ఆశ్రమ పాఠశాల, ఒక కస్తూర్బా గాంధీ పాఠశాల ఉన్నాయి. ఇందులో అనంతారం జిల్లా పరిషత్ పాఠశాలలో ఇటీవల బదిలీలపై ఉపాధ్యాయులు పలువురు వెళ్లారు..అనంతారం జిల్లా పరిషత్ పాఠశాలల 6నుంచి 10 వరకు 50 మంది విద్యార్థులు ఉండగా హెచ్‌ఎంతో పాటు ఒక్కరే ఉపాధ్యాయులు ఉన్నారు. చిరుమళ్ల ఆశ్రమ పాఠశాలలో 205 మంది విద్యార్థులు ఉండగా.. ఇద్దరు కావాల్సి ఉంది. భట్టుపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 50 మంది విద్యార్థులు ఉండగా.. నలుగురు ఉపాధ్యాయులు కావాల్సి ఉన్నారు. కరకగూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో 42 మంది విద్యార్థులు ఉండగా.. ముగ్గురు మాత్రమే ఉపాధ్యాయులు ఉన్నారు. దాంతో పాటు రాయణపేట, వట్టంవారిగుంపు ప్రాథమిక పాఠశాలలతో పాటు పలు పాఠశాలలకు ఉపాధ్యాయులను అధికారులు ఇంకా నియమించక పోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి పూర్తి స్థాయి ఉపాధ్యాయులను నియమించాలని విద్యార్థుల తల్లితండ్రులు కోరుతున్నారు.

నాలుగు మండలాలకు ఒక్కరే ఎంఈవో విధులు..

కరకగూడెం, పినపాక, మణుగూరు, అశ్వాపురం నాలుగు మండలాలకు ఒక్కరే ఇన్‌చార్జ్ ఎంఈవోగా బాధ్యతలు చేపడుతున్నారు. సుమారు 13 సంవత్సరాలుగా ఒక్కరే ఎంఈవో నాలుగు మండలాలకు ఇన్‌చార్జ్‌గా విధులు నిర్వహించడం పట్ల విద్యార్థుల తల్లితండ్రులు ఆందోళన చెందుతున్నారు. కరకగూడెం మండలంలోని కరకగూడెం జిల్లా పరిషత్, భట్టుపల్లి, అనంతారం, చిరుమళ్ల పాఠశాలలో హెచ్‌ఎంలు ఉన్నప్పటికి ఉన్నత అధికారులు మాత్రం పూర్తి స్థాయి ఎంఈవోను నియమించడంలో విఫలం అవుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. పూర్తి స్థాయి ఎంఈవో లేక పోవడం.. సరిపడ ఉపాధ్యాయులు లేక పోవడంతో ఉన్న హెచ్‌ఎంలకు అదనపు బారం పడుతుందని దాంతో పలు పాఠశాలలకు ఉపాధ్యాయులు సమయాన్ని పాటించడం లేదని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



ఉపాధ్యాయులను నియమించాలి

ఆకుల సాయి చరణ్, కరకగూడెం, పదో తరగతి విద్యార్థి



పాఠశాలలో తరగతులు ప్రారంభం అయి రోజులు గడుస్తున్న పాఠశాలకు ఉపాధ్యాయులను ఉన్నత అధికారులు నియమించలేదు. తరగతులకు ఉపాధ్యాయులు లేక పోవడంతో తరగతులలో వెనుక పడల్సి వస్తుంది. ఇప్పటికైన అధికారులు స్పందించి పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులను నియమించాలి.

చదవలేక పోతున్నాం

సట్ల చరణ్య, కరకగూడెం, పదో తరగతి విద్యార్థిని



పాఠశాలలో సరిపడ ఉపాధ్యాయులు లేక పోవడంతో చదవలేక పోతున్నాం. గత సంవత్సరం కూడా పలు పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉండేది. పాఠశాలలు ప్రారంభం అయి నెల రోజులు కావస్తున్నా ఉపాధ్యాయులను నియమించలేదు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి పూర్తి స్థాయి ఉపాధ్యాయులను నియమించాలి.

ఎన్నాళ్లిలా..?

- బదిలీల కోసం ఎక్సైజ్ కానిస్టేబుల్స్ ఎదురు చూపు



ఖమ్మం సంక్షేమ విభాగం, జూన్ 30: ఏడేళ్లుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ బదిలీల కోసం ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఎక్సైజ్‌శాఖలో సీఐలు, ఎస్‌ఐలకు స్థాన చలనం కలిగింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోను నూరుశాతం సీఐలు, ఎస్‌ఐలకు బదిలీలు జరిగాయి. ఖమ్మం జిల్లాలో 7, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 6 ఎక్సైజ్ స్టేషన్‌ల పరిదిలో 38 మంది హెడ్‌కానిస్టేబుల్స్, 133 కానిస్టేబుల్స్ విధులు నిర్వహిస్తున్నారు. 2018జూన్‌లో శాఖాపరంగా హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్‌కు బదిలీలు జరిగాయి. ఇటీవల కాలంలో ప్రభుత్వం కానిస్టేబుల్స్ నూతన నియామకం జరపటంతో ఉమ్మడి జిల్లాకు 50మంది కానిస్టేబుల్స్ ఉద్యోగాల్లో చేరారు.

ఏడేళ్లుగా ఏజెన్సీలోనే..

2018లో ఉమ్మడి ఖమ్మం జిల్లా యూనిట్‌గా బదిలీలు జరిగాయి. అప్పుడు కొంతమంది పలుకుబడి ఉపయోగించి ఖమ్మం వంటి మైదాన ప్రాంతాలకు బదిలీలు చేయించుకున్నారు. పక్క పక్క ఎక్సైజ్‌స్టేషన్‌లకు ఎక్కువ బదిలీలు జరిగాయి. పైరవీలు చేయించలేని కానిస్టేబుల్స్ ఏజెన్సీ ప్రాంతాలకు వెళ్లారు. పదవీ విరమణకు సమీపంలో ఉన్న వాళ్ల సైతం ఏజెన్సీకు బదిలీపై వెళ్లారు. ఈ నేపథ్యంలో మూడేళ్లకు జరగాల్సిన బదిలీలు ఏడేళ్లుగా జరగకపోవటంతో ఏజెన్సీ ఎక్సైజ్‌స్టేషన్‌లకే పరిమితమైన వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ బదిలీల తర్వాత భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాలు కలిపి 4వ జోన్ యూనిట్‌గా ప్రకటించారు.

క్రైమ్ ఆధారంగా లేని సిబ్బంది

ఎక్సైజ్ స్టేషన్‌లో క్రైమ్ లెక్కల ఆధారంగా సిబ్బంది బదిలీలు జరిగితే నేరాలు తగ్గుతాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భద్రాచలం, సింగరేణి, ఖమ్మం 2, కొత్తగూడెం, అశ్వరావుపేట, చర్ల, దుమ్ముగూడెం ఎక్సైజ్‌స్టేషన్‌లో ఎక్కువగా అక్రమ గంజాయి, గుడుంబా, ఇతర కేసులు అధికంగా నమోదవుతున్నాయి. అయితే ఆయా స్టేషన్‌ల పరిధిలో పదవీ విరమణకు సమీపంలో ఉన్న ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ ఎక్కువ మంది బాధ్యతలు నిర్వహిస్తున్నారు. క్రైమ్ రేట్ తక్కువగా ఉన్న మైదాన ప్రాంతంలోని స్టేషన్‌లలో యువ కానిస్టేబుల్స్ పనిచేస్తున్నారు. ఏజెన్సీలో పనిచేస్తున్న కానిస్టేబుల్స్ పిల్లలు మైదాన ప్రాంతంలో విద్యాభ్యాసం చేస్తున్నారు. 317జీవోలో బదిలీల ఫిర్యాదుల స్వీకరణ గడువు ఆదివారంతో ముగిసింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ బదిలీలు చేపట్టాలని కోరుతున్నారు.

బదిలీల కోసం విన్నవించాం

ఖరీమ్, కానిస్టేబుల్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు

ఏడేళ్లుగా శాఖాపరంగా అధికారికంగా హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్‌కు బదిలీలు చేపట్టకపోవడంతో ఇబ్బందులుపడుతున్నారు. బదిలీలు నిర్వహించాలని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి, ఉన్నతాధికారులకు అనేక వినతులు అందించాం. జీవో-317 ముగిసిన వెంటనే హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్‌కు పారదర్శికంగా బదిలీలు జరగాలని కోరుకుంటున్నాం.

రెండో రైలు మార్గం కోసం భూసేకరణ

- మండలంలో 76ఎకరాల సేకరణ లక్ష్యం

కారేపల్లి, జూన్30: రైల్వే లైన్ కోసం భూసేకరణ చేస్తున్నారు. డోర్నకల్ రైల్వే జంక్షన్ నుంచి వయా కారేపల్లి మండలంలోని పలురైల్వేస్టేషన్ల ద్వారా కొత్తగూడెం వరకు నూతనంగా ఏర్పాటు చేయనున్న రెండో లైన్‌కోసం రైతుల వద్దనుంచి అవసరమైన భూసేకరణకోసం సోమవారం నుంచి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ సంపత్‌కుమార్ తెలిపారు. మండలంలో రైతులనుంచి మొత్తం76ఎకరాలను సేకరించాల్సి ఉందన్నారు. ఈవిషయంపై రెండు రోజులక్రితం సంబంధిత రైల్వే అధికారులతో చర్చలు జరిపిన్నట్లు తహసీల్దార్ తెలిపారు. స్టేషన్లకు సమీపంలోని రైతులతో సమావేశాలుఏర్పాటు చేయడం, వారివద్ద నుంచి సేకరించాల్సిన అంశా లపై రైల్వే, రెవెన్యూ అధికారుల సమక్షంలో మాట్లాడతామని తెలిపారు. ప్రభుత్వం ఆయా ప్రాంతలలో కలిగిఉన్న భూములవిలువలను బట్టి రైతులకు పరిహారం చెల్లిస్తామని తెలిపారు.



తహసీల్దార్ సంపత్‌కుమార్

శ్యాంప్రసాద్ సేవలు మరువలేనివి: బీజేపీ

ఖమ్మం బైపాస్‌రోడ్, జూన్30: దేశ సమగ్రత కోసం నిరంతరం పరితపించి దేశమాత సేవలో తృణప్రాయంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ ప్రాణాలను వదిలివేశారని, అలాంటి వ్యక్తి స్థాపించిన పార్టీలో కార్యకర్తలు కావడం గర్వకారణంఅని బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి తెలిపారు మోదీ ప్రధానిగా మూడోసారి బాధ్యతలు చేపట్టిన అనంతరం మన్‌కీబాత్ పేరుతో ప్రజల ఉద్దేశించి ఆదివారం ప్రసంగించారు. దీన్ని కార్యకర్తలతో కలిసి శ్రీధర్‌రెడ్డి వీక్షించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శ్యాంప్రసాద్ ముఖర్జీ త్యాగంతోన కశ్మీర్ భారత భూభాగంలో అంతర్భాగంగా ఉన్నదని గుర్తు చేశారు. శ్యాంప్రసాద్ వర్ధంతి జూన్ 23 మొదలుకుని జులై 6న జయంతి వరకు బీజేపీ నాయకులు కార్యకర్తలు సామాజిక కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామరాథోడ్, నున్న రవికుమార్, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య తదితరులుపాల్గొన్నారు.



మాట్లాడుతున్న కొండపల్లి శ్రీధర్ రెడ్డి



అటవీజీవిని చూపుతున్న యువకులు

అదిగో అలుగు..

- అరుదైన అటవీ ప్రాణి లభ్యం

లక్ష్మీదేవిపల్లి, జూన్ 30: లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని ఎదురుగడ్డ గ్రామంలో అరుదుగా కనిపించే ఆటవీ ప్రాణి అలుగు (పాంగోలిన్) ఆదివారం దర్శనమిచ్చింది. ఈ అరుదైన అడవి జీవి ఎదురుగడ్డ గ్రామంలోని చెట్ల పొదళ్ల నుంచి వీధి రోడ్డు దాటుతండగా గ్రామస్థులు చూశారు. ఈ అరుదైన జీవిని చూసేందుకు ప్రజలు ఎగపడ్డారు. కొద్దిసేపు దాన్ని పట్టుకుని యువకులు సందడి చేశారు. వెంటనే అలుగును అక్కడున్నయువకులు పట్టుకుని అటవీ శాఖ అధికారులకు సమాచారం అందచేసి వారికి స్వాధీనం చేశారు. ఈ అలుగు ఎంతో విలువైందని కూడా కొందరు చర్చించుకుంటున్నారు. అయితే భారీ వర్షం కురవడం అడవిలో నుంచి వరదకు ఆ అటవీ జీవి అలుగు కొట్టుకొచ్చినట్లు తెలుస్తోంది. యువకులు అటవీశాఖ అధికారులకు అప్పగించారు.

నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు అంజన్

- సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ, కూనంనేని, పువ్వాడ, చాడా

ఖమ్మం సంక్షేమ విభాగం, జూన్ 30: భారత కమ్యూనిస్టు పార్టీలో నిబద్ధత కలిగిన మహానేతగా అతుల్ కుమార్ అంజన్ ఆదర్శవంతమైన రాజకీయ జీవితాన్ని గడిపారని ఆయన స్ఫూర్తితో ప్రతీ కార్యకర్త, నాయకులు పార్టీ కోసం పనిచేయాలని సీపీఐ జాతీయ సమితి కార్యదర్శి కె. నారాయణ, రాష్ట్ర సమితి కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన అతుల్‌కుమార్ అంజన్‌కు ఆదివారం ఖమ్మంలో నిర్వహించిన సమావేశంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన చిత్రపటానికి జాతీయ సమితి కార్యదర్శులు కె. నారాయణ, అజీజ్ పాషా, రాష్ట్ర సమితి కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, పర్శ పద్మ, బాగం హేమంతరావు, పోటు ప్రసాద్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతుల్ కుమార్ అంజన్ విద్యార్థి, యువజన ఉద్యమాల నుంచి అఖిల భారత రైతు సంఘం జాతీయ అధ్యక్షుడి వరకు ఎదిగిన క్రమాన్ని వివరించారు.



నివాళులు అర్పిస్తున్న సీపీఐ నాయకులు

అభ్యర్థులు ఎన్నికల ఖర్చులు సమర్పించాలి

ఖమ్మం కలెక్టరేట్, జూన్ 30: ఇటీవల పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు తుది అకౌంట్స్‌ను వ్యయ పరిశీలకులకు అందజేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్నికల అధికారి, పార్లమెంట్ సాధారణ ఎన్నికల వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణస్వామి, శంకరనంద్ మిశ్రాలతో కలిసి, ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి పోటీ చేసిన అభ్యర్థుల ఎన్నికల ఖర్చుపై వివిధ పార్టీల అభ్యర్థులు, ఏజెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో డీఆర్డీవో సన్యాసయ్య, డీసీవో ఖుర్షీద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్అండ్‌బీ ఎస్ఈగా హేమలత..

ఖమ్మం కలెక్టరేట్, జూన్ 30: ఆర్అండ్‌బీ సూపరింటెండెంట్‌గా ఎంబీ హేమలత నియమితులయ్యారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఈ శ్యాంప్రసాద్ పదవీవిరమణ చేశారు. ఆయన స్థానంలో సత్తుపల్లిలో ఈఈగా విధులు నిర్వర్తిస్తున్న హేమలతను నియమించారు. ఆమె ఆదివారం బాధ్యతలు చేపట్టారు. పూర్వ ఎస్ఈ శ్యాంప్రసాద్ హేమలతకు బాధ్యతలను అప్పగించారు. పదవీవిరమణ పొందిన శ్యాంప్రసాద్‌ను పలువురు అధికారులు ప్రముఖులు పుష్పగుచ్ఛాలతో అభినందించారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఈ హేమలతను కూడా పుష్పగుచ్ఛాలతో స్వాగతించారు. ఖమ్మం ఈఈగా ప్రస్తుతం డీప్యూటీ ఎస్ఈగా పనిచేస్తున్న వెంకటశేషును నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులు

మధిర, జూన్ 30: మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యాసంవత్సరానికి గాను పలు సబ్జెక్టుల్లో బోధించేందుకు గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఏఎల్ఎన్ శాస్త్రి కోరారు. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ, పొలిటికల్ సైన్స్ సబ్జెక్టులలో బోధించుటకు అతిథి అధ్యాపకులను నియమిస్తున్నట్లు తెలిపారు. అర్హులు ఈనెల 2వతేదీ సాయంత్రం 4గంటల లోపు దరఖాస్తులను కళాశాలలో అందజేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు పీజీలో 50శాతం, ఇతర అభ్యర్థులు పీజీలో 55శాతం మార్కులు తప్పని సరిగా వచ్చి ఉండాలని తెలిపారు. ఇంటర్వ్యూలు ఈనెల 4వతేదీ కళాశాలలో ఉదయం 10గంటలకు నిర్వహిస్తామని తెలిపారు.

వరదల వేళ..
సీడబ్ల్యూసీయే కీలకం

- వర్షపాతం, గోదావరి నీటి మట్టంపై అప్రమత్తం చేయడంలో కీలకపాత్ర
- వరద ఉధృతి సమాచారం అందించడం ద్వారా ముందస్తు చర్యలకు తోడ్పాటు
- గోదావరి సర్కిల్‌లో రెండు డివిజన్‌లు, ఆరు సబ్ డివిజన్లు
- స్వర్ణోత్సవంలో అడుగిడిన భద్రాద్రిలో ఎస్‌డీఈ కార్యాలయం


భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం (ఫైల్)



సీడబ్ల్యూసీ కార్యాలయం

భద్రాచలం, జూన్30: గోదావరి నదీ పరివాహక ప్రాంతంలో వర్షాకాలం వరదల సమయం వచ్చిందంటే ఈ ప్రాంతవాసులకు ఎంతో ఆందోళన. ఎందుకంటే ఏ క్షణాన గోదారమ్మ ఉగ్రరూపం చూపుతుందో ఎప్పుడు తమ ఇళ్లు మునుగుతాయో తెలియక బిక్కు బిక్కు మంటూ నదీ పరివాహక ప్రాంతవాసులు మూడు నెల ల పాటు జీవిస్తారు. ఈ క్రమంలో ఎక్కడ ఎంత వర్షపాతం నమోదైంది? గోదావరినీటిమట్టం ఎంత పెరుగుతుంది? ఎగువన గోదావరి ఉగ్రరూపం ఎలా ఉంది ఇలాంటి ఎన్నో ప్రశ్నలకు ఆ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో సమాచారం సేకరించి ప్రభుత్వానికి, రాష్ట్ర, జిల్లా అధికార యంత్రాంగంకు నివేదిస్తారు. దీంతో ప్రభుత్వం పూర్తిస్థాయిలో అప్రమత్తమై జిల్లా అధికార యంత్రాంగంకు చేపట్టాల్సిన చర్యలపై ఆదేశాలు జారీ చేస్తుంది. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని కేంద్ర జల సంఘం(సీడబ్ల్యుసీ)నిర్వహించే పాత్ర ఎంతో అమూల్యమైనది. సీడబ్ల్యుసీలో పని చేసే అధికారులు సిబ్బంది 365 రోజులు నదీ ఉధృతి, ఎండల తీవ్రత, చలి తీవ్రత, గాలివేగం తదితర అంశాలను సాంకేతికంగా పరిశీలించి లెక్కించడంలో నిపుణులు. వరదల సమయంలో అధికార యంత్రాంగం అప్రమత్తమయ్యేందుకు వీరి సమాచా రం ఆయువుపట్టు. ప్రతి ఏడాది జూలై, ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో వచ్చే వరదల సమయంలో ఆ శాఖ పనితీరుపైనే గోదావరి నదీ పరివాహక ప్రాంతం ఆధారపడి ఉంటుందంటే అతిశయోక్తి కాదు.

కృష్ణా-గోదావరి నదుల సమాచారం వేర్వేరుగా సేకరిస్తున్నా ఈ రెండింటిని అనుసంధానం చేసేదే కృష్ణా-గోదావరి బేసిన్. అందులో గోదావరి సర్కిల్ ఎంతో కీలకం. హైదరాబాద్‌లో దీని ప్రధాన కార్యాలయం ఉంది. అక్కడ గోదావరి సర్కిల్ చీఫ్ ఇంజనీరుతో పాటు సూపరింటెండెంట్ ఇంజనీరు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయాలు ఉన్నాయి. మహారాష్ట్రలోని నాందేడ్‌లో సబ్ డివిజనల్ ఇంజనీరు కార్యాలయం ఉండగా తెలంగాణలోని నిజామాబాద్, భద్రాచలంలలో, ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రిలో సబ్ డివిజనల్ కార్యాలయాలు ఉన్నాయి.




గోదావరి ఒడ్డున ఏర్పాటు చేసిన సాంకేతిక పరికరాలు

50వ వసంతంలోకి భద్రాద్రి సీడబ్ల్యూసీ

కేంద్ర జల సంఘ కార్యాలయం భద్రాచలంలో 50వ వసంతంలోకి అడుగిడింది 1975 జనవరి ఒకటిన సీడబ్ల్యుసీ ఎస్‌డీఈ కార్యాలయాన్ని భద్రాచలంలో ఏర్పాటు చేశారు. ఆనాటి నుంచి గోదావరి నీటిమట్టాలను అంచనా వేయడం, వరద సమయంలో మన్యం ప్రజలను అప్రమత్తం చేయడంలో కేంద్ర జల సంఘం అధికారులు అత్యంత కీలక పాత్రవహిస్తున్నారు. తాము సేకరించిన సమాచారంను భద్రాచలం సబ్‌కలెక్టరు ద్వారా జిల్లా కలెక్టరుకు అందిస్తారు. అక్కడ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, ప్రభుత్వానికి ఈ సమాచారం చేరుతుంది. 1,236 కి.మీ. వద్ద భద్రాద్రి గోదావరి మొత్తం పొడవు 1,464.19 కి.మీ. అయితే 1236 కి.మీ. ప్రవహించిన అనంతరం గోదావరి భద్రాచలం చేరుకుంటుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఉమ్మడి ఏడు జిల్లాల్లో 770 కి.మీ. గోదావరి ప్రవహిస్తుంది. ఇక్కడ పొడవు 1600 మీటర్లు. భద్రాచలం వద్ద జీరో ఆఫ్ గేజ్ 107గా నిర్ధయించబడింది. దుమ్ముగూడెం వద్ద 167, కూనవరం వద్ద 88.3 అడుగులుగా ఉంది. గోదావరి రాజమండ్రి నుంచి మూడు పాయలుగా చీలి సముద్రంలోకి కలుస్తుంది. ఒక పాయ గౌతమి గోదావరి ద్వారా పాండిచేరి రాష్ట్రంలోని యానం వద్ద కలుస్తుండగా వశిష్ఠ గోదావరిగా అంతర్వేదిలో, వైనతేయ గోదావరిగా కొమరగిరి పట్టణం వద్ద కలుస్తోంది.

వరదల వేళ గోదావరి ఉధృతి ఏ విధంగా ఉంది?, ఎన్నిగంటలకు ఎన్ని అడుగులు వచ్చే అవకాశం ఉంది రాబోయే 24 గంటల్లో వరద తీవ్రత ఏ విధంగా ఉంటుంది తదితర సమాచారంను భద్రాచలం సీడబ్ల్యుసీ కార్యాలయంలోని అధికారులు, సిబ్బంది వైర్‌లెస్ సెట్ ద్వారా వివిధ కేంద్రాల నుంచి సేకరించి హైదరాబాద్‌లోని ప్రధాన కార్యాలయంకు చేరవేస్తారు. వివిధ సబ్ డివిజన్ల ద్వారా వచ్చిన సమాచారంను క్రోడీకరించి గోదావరి స్వరూపాన్ని దాని ఉధృతిని ఎంత నీటిమట్టంలో ఉంది అనే సమాచారాన్ని ప్రభుత్వానికి ఉన్నతాధికారులు అందజేస్తారు.


GOVERNMENT OF INDIA
CENTRAL WATER COMMISSION
NAME OF SITE :- BHADRACHALAM . ZERO OF GAUGE :- 107.00
YEARWISE MAXIMUM GAUGE READING

S.No	DATE	MAXIMUM GAUGE READING	S.No	DATE	MAXIMUM GAUGE READING
1	22 JUN 1976	63.9	27	26 AUG 2002	50.0
2	24 AUG 1977	49.9	28	27 JULY 2003	45.8
3	02 SEP 1978	54.2	29	05 AUG 2004	37.6
4	27 JUN 1979	44.7	30	20 SEP 2005	54.9
5	04 AUG 1980	48.0	31	06 AUG 2006	66.9
6	11 AUG 1981	58.9	32	10 AUG 2007	53.7
7	16 AUG 1982	34.5	33	06 AUG 2008	47.3
8	14 AUG 1983	63.5	34	28 AUG 2009	31.0
9	22 AUG 1984	38.8	35	08 AUG 2010	59.7
10	15 AUG 1985	36.9	36	02 SEP 2011	43.3
11	16 AUG 1986	75.6	37	22 AUG 2012	46.4
12	10 JUL 1987	35.8	38	03 AUG 2013	61.6
13	29 JUL 1988	57.3	39	08 SEP 2014	56.1
14	26 JUL 1989	52.5	40	22 JUN 2015	41.0
15	24 AUG 1990	70.8	41	12 JUL 2016	52.4
16	18 AUG 1991	46.3	42	20 JUL 2017	36.7
17	16 AUG 1992	52.9	43	22 AUG 2018	50.0
18	06 AUG 1993	37.0	44	09 SEP 2019	51.2
19	07 SEP 1994	58.6	45	17 AUG 2020	61.6
20	22 OCT 1995	57.6	46	24 JUL 2021	48.6
21	25 AUG 1996	30.0	47	16JUL2022	71.3
22	29 AUG 1997	34.7	48	29 JULY 2023	56.1
23	17 SEP 1998	38.3			
24	12 AUG 1999	41.1			
25	30 AUG 2000	54.6			
26	22 AUG 2001	53.8			

FIRST WARNING LEVEL : 43.0 Ft
SECOND WARNING LEVEL : 48.0 Ft
DANGER LEVEL : 53.0 Ft

సీడబ్ల్యూసీ కార్యాలయంలో ప్రతి ఏడాది అత్యధిక నీటిమట్టాలను తెలిపే పట్టిక

దేవాదాయశాఖ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి


మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతి పత్రం ఇస్తున్న దేవాదాయశాఖ ఉద్యోగ, అర్చక సంఘాల నేతలు

ఖమ్మంసాంస్కృతికం, జూన్ 30: దేవాదాయ శాఖ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు దేవాదాయ శాఖ ఉద్యోగ, అర్చక సంఘాల నేతలు ఆదివారం వేర్వేరుగా వినతి పత్రాలు సమర్పించారు. మంత్రులను క్యాంపు కార్యాలయాల్లో దేవాదాయ శాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామారావు ఆధ్వర్యంలో వెళ్లి కలిశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉద్యోగులకు గ్రాంట్‌ఇన్ ఎయిడ్ మంజూరు చేయాలని కోరారు. దేవాదాయ శాఖ ఉద్యోగుల సర్వీసు సమస్యలు నివారించాలని కోరారు. దేవాదాయ శాఖలో ఆలయాలకు సరిపడా ఉద్యోగులు లేక పోవడం వల్ల ఒకో ఉద్యోగిపై అదనపు భారం పడుతోందని, వెంటనే తగినంత మంది కొత్త ఉద్యోగులను నియమించాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తోటకూర వెంకటేశ్వర్లు, బగాది మురళి, అర్చక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాములూరు వీరభద్ర శర్మ, కె. రాధాకృష్ణ శర్మ ఉన్నారు.

అలరించిన 'నాపాట పంచామృతం'

ఖమ్మంసాంస్కృతికం, జూన్ 30: దివంగత గాయకుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం జయంతి సందర్భంగా మొగిలి ఎంటర్ టైనమెంట్స్ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన నాపాట పం చామృతం కార్యక్రమం ఆద్యంతం ప్రేక్షకులను అలరించింది. పలు హిట్ చిత్రాల్లో బాల సుబ్రమణ్యం ఆలపించిన గీతాలను గాయనీ గాయకులు వీనుల విందుగా ఆలపించారు. బాలు పాటల సంగీత విభావరి కావడంతో సంగీతాభిమానులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ప్రముఖ గాయనీ గాయకులు కీర్తన, కీర్తి, క్రాంతి, అల్లి శంకర్, రామారావు, సత్యానందం, లక్ష్మణ్ తదితరులు పాడిన పాటలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి శేషు, ముత్తమాల ప్రసాద్, నాగసాయి, మొగిలి గుణకర్ తదితరులు పాల్గొన్నారు.


పాటలు పాడుతున్న గాయకులు

భద్రాచలం ఈవోగా బాధ్యతలు చేపట్టిన రమాదేవి

భద్రాచలం, జూన్ 30: భద్రాచలంలోని సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి ఆదివారం ఉద్యోగ బాధ్యతలు తిరిగి చేపట్టారు. ఇటీవల తొమ్మిది రోజుల పాటు వ్యక్తిగత సెలవుపై ఈవో రమాదేవి వెళ్లారు. ఈ సమయంలో ఇన్‌చార్జిగా దేవాదాయ శాఖ వరంగల్ డిప్యూటీ కమిషనర్ టి.శ్రీకాంతారావు బాధ్యతలు నిర్వహించారు. సెలవు నుంచి వచ్చిన అనంతరం ఆమె బాధ్యతలు చేపట్టారు. ఇదిలా ఉండగా దేవస్థానంలోని ఉద్యోగులతో ఈవో సమావేశమై వివిధ విభాగాలపై అంతర్గత సమీక్ష నిర్వహించినట్లు సమాచారం.


బాధ్యతలు చేపట్టిన ఈవో రమాదేవి

భద్రాద్రి రామయ్యకు అభిషేకం, స్వర్ణ పుష్పార్చన

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారికి ఆదివారం సందర్భంగా స్వర్ణ పుష్పార్చన, అభిషేకం నిర్వహించారు. ఉదయం నుంచి ముసురు ఉండటంతో ముందస్తు జాగ్రత్తగా నిత్యకల్యాణాన్ని బేడా మండపంలో నిర్వహించారు. నిత్యకల్యాణంలో 70 జంటలు పాల్గొన్నాయి.

రామయ్యను దర్శించుకున్న ఐటీడీఏ పీవో దంపతులు

భద్రాచలం, జూన్ 30: భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి వారిని ఐటీడీఏ పీవో బి.రాహుల్ దంపతులు దర్శించుకున్నారు. పీవోకు దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అలాగే వారికి వైదిక సిబ్బంది ఆశీర్వచనం అందజేశారు. అదేవిధంగా దేవస్థానం తరపున శాలువ, జ్ఞాపిక, స్వామి వారి ప్రసాదాన్ని దేవస్థానం ఈవో రమాదేవి అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఈ వి.రవీంద్రనాథ్, ఆలయ పర్యవేక్షకులు లింగాల సాయిబాబా, వేద పండితులు లింగాల రామకృష్ణ ప్రసాద్, వేనూతుల ఆంజనేయ వర ప్రసాద్, రామాయణ పారాయణదారులు ఎస్టీజ అంతర్వేది కృష్ణమాచార్యులు, అర్చకులు పాల్గొన్నారు.


పూజల్లో పాల్గొన్న పీవో రాహుల్ దంపతులు

మహిళలపై దాడి చేయడం అమానుషం

● తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కేవీ కృష్ణారావు

ఖమ్మంచర్చికాంపౌండ్, జూన్30: స్థల వివాదంలో మహిళలపై దౌర్జన్యం చేయడం అమానుషమని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కేవీ కృష్ణారావు అన్నారు. ఆదివారం ఖమ్మం నగర పరిధిలోని ఓ భూమికి సంబంధించిన వివాదంలో అక్కడున్న మహిళలపై దౌర్జన్యం చేయడాన్ని ఖండిస్తూ జడ్పీసెంటర్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ప్రజాసంఘాల ఐక్యవేదిక, పలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రకటించారు. ఈసందర్భంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఒక స్థల వివాదం కోర్టు పరిధిలో ఉండగా, ఇరుపక్షాలు ఆస్థలంలో ప్రవేశించకూడదని, కోర్టు తుది తీర్పు వచ్చేవరకు ఉండకుండా ఈస్థలం తమదే అంటూ మహిళలపై దాడికిదిగడం హేయమైన చర్య అన్నారు. ప్రజస్వామ్యబద్ధంగానే ఈసమస్యను ఎదుర్కొంటామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రునాయక్, పేల్లూరి విజయ్‌కుమార్, బాలిని భాస్కరరెడ్డి, దొడ్డ శ్రీనివాస్‌రెడ్డి, చేపూరి సంధ్యారాణి, శ్రావణి, నైనీషా, మలీదు నవజ్యోత్, భూక్యా ఉపేంద్రాబాయి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కేవీ కృష్ణారావు

పాము కాటుతో మహిళ మృతి

నేలకొండపల్లి, జూన్30: పాము కాటుతో మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని సదాశివపురం గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చింతకాని మండలం నేరడకు చెందిన కోటా ఆదెమ్మ(82)నేలకొండపల్లి మండలం సదాశివపురంలోని తన కుమార్తె ఇంటికి శనివారం వచ్చింది. ఈ క్రమంలో చింతచిగురు కోస్తుండగా పాము కాటుకు గురైంది. గమనించిన కుటుంబసభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం నేలకొండపల్లి సీహెచ్‌సీకి తరలించారు. అనంతరం ఖమ్మం తరలించగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట నాగరాజు తెలిపారు.

ఏటీఎంలో చోరీకి యత్నం

ఖమ్మంక్రైం, జూన్30: ఓ ఏటీఎంలో గుర్తు తెలియని వ్యక్తి చోరీకి ప్రయత్నించిన సంఘటన శనివారం అర్ధరాత్రి నగరంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని ఖానాపురంలో ఎస్‌బీఐ ఏటీఎంలో గుర్తు తెలియని ఓ వ్యక్తి రాయితో ఏటీఎంను ధ్వంసం చేసే ప్రయత్నం చేశాడు. ఈసంఘటన సీసీ కెమెరాలో రికార్డు కావడంతో గమనించిన బ్యాంకు సిబ్బంది ఆదివారం అర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మొదట సదరు వ్యక్తి ఏటీఎం కార్డు ద్వారా నగదు డ్రా చేసే ప్రయత్నం చేసి, తర్వాత రాయితో కొట్టినట్లు సీసీ కెమెరాలో రికార్డు అయ్యిందని, మద్యం మత్తులో ఇలా చేసి ఉండొచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది.

ఏడేళ్లుగా పరారీలో నిందితుడు

తల్లాడ, జూన్ 30: పోక్సో కేసులో నిందితుడు ఏడేళ్లుగా పరారీలో ఉన్నాడని అతని ఆచూకీ తెలిసిన వారు సమాచారం అందించాలని తల్లాడ ఎస్ఐ బి.కొండల్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. తల్లాడ మండలం నూతనకల్ గ్రామానికి చెందిన కర్లకంటి అంబేద్కర్‌పై 2017వ సంవత్సరంలో తల్లాడ పోలీస్‌స్టేషన్‌లో పోక్సో యాక్టు కింద కేసు నమోదైనట్లు తెలిపారు. కేసు నమోదైనప్పటి నుంచి నిందితుడు పరారీలో ఉన్నట్లు వివరించారు. ఖమ్మం జిల్లా మొదటి అదనపు ససెస్స్ జడ్జి న్యాయస్థానం వారు అతడిపై అరెస్టు వారెంట్ జారీ చేశారని తెలిపారు. నిం దితుడి ఆచూకీ తెలిసిన వారు సెల్ నెంబర్ 87126 59154, 87126 59155 లకు సమాచారం అందించాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.


పరారీలో ఉన్న నిందితుడు

రహదారిపై పడిన చెట్టు

● ఐదు కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు

వైరా, జూన్ 30: మండలంలోని రెబ్బవరం గ్రామానికి సమీపంలో వైరా-జగ్గయ్యపేట, మధిర ఆర్‌అండ్‌బీ రహదారిపై ఆదివారం ఉదయం చెట్టు విరిగి రోడ్డుపై పడిపోవడంతో రెండువైపులా భారీగా ట్రాఫిక్ స్తంభించిపోయింది. దాదాపు మూడుగంటల సేపు వాహనాల రాకపోకలు నిలిచిపోవడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పోలీసులు అక్కడకు చేరుకొని చెట్టును తొలగించేందుకు మూడుగంటల సమయం పట్టింది. ఐదు కిలోమీటర్ల పొడవున వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు చెట్టును తొలగించి రాకపోకలు పునరుద్ధరించారు.


రహదారిపై స్తంభించిన ట్రాఫిక్

ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

- స్తంభాద్రి ఆస్పత్రిని ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

ఖమ్మం కలెక్టరేట్, జూన్ 30: "నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించినప్పుడే ప్రజలు ఆదరిస్తారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం ఖమ్మం నగరంలో స్తంభాద్రి హాస్పిటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం నగరం వైద్య హబ్‌గా రూపాంతరం చెందుతోందన్నారు. సామాన్య..మధ్యతరగతి ప్రజానీకానికి అత్యాధునిక సౌకర్యాలతో, మెట్రోపాలిటన్ నగరాలకు దీటుగా స్తంభాద్రి యాజమాన్యం అడ్వాన్స్ వైద్యసేవలను అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరమని అన్నారు..హాస్పిటల్ లో ఒకేచోట దశబ్దకాలం అనుభవం కలిగిన ఐదు రకాల ప్రత్యేక(స్పెషలైజేషన్) వైద్య బృందం సేవలు అందించడం హర్షనీయమన్నారు..ప్రజలకు నాణ్యతతో కూడిన వైద్య సేవలు అందిస్తూనే, నిరుపేదలకు రాయితీ విధానాన్ని అందిస్తూ, వారి మన్ననలను పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం స్తంభాద్రి హాస్పిటల్ వైద్య బృందం న్యూరో సర్జన్ డాక్టర్ గట్టినేని సురేష్, ఆర్థో డాక్టర్ డాక్టర్ మేదరమెట్ల అనిల్ కుమార్, యురాలజిస్టు డాక్టర్ గుమ్మడి రాఘవేంద్ర, కార్డియాలజిస్టు డాక్టర్ పేర్ల హర్షతేజ, ఎండి జనరల్ మెడిసిన్ డాక్టర్ డొగిపర్తి కృష్ణసుమంత్‌లు మాట్లాడుతూ విశాలమైన స్థలంలో ప్రత్యేక డాక్టర్ల వైద్య సేవలతో స్తంభాద్రి హాస్పిటల్ ను అందుబాటులోకి తీసుకొచ్చామని అన్నారు. హాస్పిటల్‌లో అత్యాధునిక క్యాథల్యాబ్, సిటీ స్కాన్ సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేశామని, ఆస్పత్రి సేవలను ప్రజలు సద్వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలను ముఖ్యఅతిథులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నేత పువ్వాడ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు, నున్నా నాగేశ్వరావు, భాగం హేమంతరావు, పొతినేని సుదర్శన్, గల్లా సత్యనారాయణ, కార్పొరేటర్ బిజె క్లెమెంట్, నగర ప్రముఖులు పాల్గొన్నారు.


డిప్యూటీ సీఎం భట్టితో స్తంభాద్రి ఆస్పత్రి వైద్య బృందం


స్తంభాద్రి ఆస్పత్రిని ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల

మునిగిన పర్ణశాల నారచీరలు

దుమ్ముగూడెం, జూన్ 30: మండల వ్యాప్తంగా ఆదివారం ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల నారచీరల ప్రాంతంలోని ఓ పక్క ముంపునకు గురైంది. ఉదయం నారచీరల ప్రాంతంలో స్వామి వారి పాదాల వద్దకు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన ఫుట్ బ్రిడ్జి నీట మునిగింది. దీంతో దర్శనానికి వచ్చిన భక్తులు కొంతసేపు ఇబ్బంది పడ్డారు. కొంత సేపటికి వరద ఉధృతి తగ్గడంతో దర్శనానికి ఇబ్బందులు తొలిగాయి.


నీట మునిగిన ఫుట్ బ్రిడ్జి దృశ్యం

వివాహిత మృతి

- మృతిపై అనుమానం ఉందంటూ బంధువులు, కుటుంబ సభ్యుల ఫిర్యాదు
- పోలీస్‌స్టేషన్ వద్ద ఇరువర్గాల ఘర్షణ
- సదాశివపురంలో ఘటన


విజయ మృతదేహం

నేలకొండపల్లి, జూన్30: ఇంట్లో ఫోన్ మాట్లాడుతూ ఆకస్మికంగా ఓ వివాహిత మృతి చెందిన సంఘటన మండలంలోని సదాశివపురంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని సదాశివపురానికి చెందిన జిల్లపల్లి అవినాష్‌తో సూర్యాపేట జిల్లా, మునగాల మండలం, తాడ్వాయికి చెందిన విజయ(32)తో 13 ఏళ్ల క్రితం వివాహం అయ్యింది. కాగా ఆదివారం ఉదయం అవినాష్ వంట చేస్తుండగా, విజయ తన తల్లితో ఫోన్‌లో మాట్లాడుతూ ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. వెంటనే కుటుంబ సభ్యులు ఆమెను నేలకొండపల్లి వైద్యశాలకు తరలించారు. ఆమెను పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు తెలిపారు. ఆసమయంలో మృతురాలి కుమార్తె ఇంట్లోనే ఉంది. కాగా ఇంట్లో ఆకస్మాత్తుగా కిందపడిపోగా, వెంటనే మేము ఆస్పత్రికి తీసుకెళ్లామని, పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు చెప్పారని మృతురాలి భర్త అవినాష్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

కాగా విజయ మృతిపై అనుమానాలు ఉన్నాయని, వివాహం అయినప్పటి నుంచి ఇరువురు తరుచూ ఘర్షణ పడేవారని, మృతురాలి బంధువులు చెబుతున్నారు. అదనపు కట్నం కావాలని వేధించేవాడని పేర్కొన్నారు. తమ కుమార్తెను తన అల్లుడే చంపి ఉంటాడని మృతురాలి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈమేరకు తమ కుమార్తె మృతిపై పలు అనుమానాలున్నాయని పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

మృతురాలి బంధువులు, మృతురాలి భర్త తరుపు బంధువులు పోలీస్‌స్టేషన్ ఎదుట వాగ్వాదానికి దిగారు. వారి అరుపులు, కేకలతో పోలీస్‌స్టేషన్ చుట్టుపక్కల ప్రాంతం దద్దరిల్లిపోయింది. పోస్టుమార్టం చేసిన అనంతరం వచ్చిన రిపోర్టును బట్టి చర్యలు తీసుకుంటామని, అప్పటి వరకు సంయమనం పాటించాలని ఎస్ఐ నాగరాజు మృతురాలి బంధువులకు పదే పదే చెప్పినప్పటికీ లాభం లేకుండాపోయింది. ఇరువర్గాలు రాళ్లు రువ్వుకోవడంతో పాటు పరస్పరం బాహాబాహీకి దిగడంతో పోలీసులు స్వల్పంగా లాఠీచార్జి చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈగందరగోళంలో పోస్టుమార్టం చేయడం సోమవారానికి వాయిదా పడింది.


పోలీస్‌స్టేషన్ ఎదుట ఘర్షణకు దిగిన ఇరువర్గాలను చెదరగొడుతున్న పోలీసులు

'శ్యాంప్రసాద్ సేవలు ప్రశంసనీయం'

ఖమ్మం కలెక్టరేట్, జూన్ 30: రహదారులు, భవనాల శాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్థాయి నుంచి సూపరింటెండెంట్‌గా విధులు నిర్వర్తించిన శ్యాంప్రసాద్ ప్రశంసనీయుడని పలువురు వక్తలు అన్నారు. ఆదివారం ఖమ్మం నగరంలో మొగిలిపాపిరెడ్డి ఫంక్షన్‌హాల్లో ఆర్‌అండ్‌బీ ఎస్ఈ శ్యాంప్రసాద్ పదవీ విరమణ సందర్భంగా ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశానికి కొండబాల కోటేశ్వరరావు, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ ఎంటీ హేమలత, క్వాలిటీ కంట్రోల్ ఎస్ఈ ఏపీ రావు, టీజీవో రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఏఈఈ స్థాయి నుంచి పర్యవేక్షక ఇంజనీర్‌గా ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమన్నారు. జిల్లాలో రహదారుల విస్తరణ, నూతన కలెక్టరేట్ భవనాల సముదాయం, మెడికల్ కళాశాలకు భవనాల రూపకల్పనలో ఆయన పాత్ర మరువరానిదన్నారు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఆయన హయంలో జిల్లాలో జరిగాయన్నారు. ఉద్యోగిగా ఎన్ని సేవలు నిర్వర్తించినా ప్రతి ఒక్కరూ పదవీ విరమణ తప్పదని అన్నారు. ఈ సందర్భంగా పలువురు అతిథులు శ్యాం ప్రసాద్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈఈలు వెంకటవేణు, ఎన్నెస్పీ ఈఈ యుగంధర్, కాంట్రాక్టర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సామినేని వెంకటేశ్వరరావు, కనపర్తి సీతయ్య, కిసాన్ శ్రీనివాసరావు, మెగిలి శ్రీనివాసరెడ్డి, కృష్ణయ్య పలువురు ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న విశ్రాంత ఎస్ఈ శ్యాంప్రసాద్

ఆయిల్ ట్యాంకర్, ఆర్టీసీ బస్సు ఢీ

- లారీ డ్రైవర్‌తో సహా 12మందికి గాయాలు
- కిష్టారం ఓసీ సమీపంలో ప్రమాదం

సత్తుపల్లిరూరల్, జూన్ 30: ఆయిల్ ట్యాంకర్, ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటన లో 12 మందికి గాయాలైన సంఘటన ఆదివారం సత్తుపల్లి మండలం కిష్టారం ఓసీ సమీపంలో చోటుచేసుకుంది. బస్ కండక్టర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు రాజమండ్రి వెళ్తుండగా సత్తుపల్లి సమీపంలో ఖమ్మం వైపు వెళ్తున్న ఆయిల్ ట్యాంకర్ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ క్యాబిన్‌లో ఇరుక్కుపోగా బస్సు మధ్యభాగం వరకు దెబ్బతింది. అటుగా వెళ్లే వాహనదారులు, బస్సులోని ప్రయాణికులు డ్రైవర్‌ను బయటకు తీయగా స్వల్పగాయాలతో బయటపడ్డాడు.

కాగా బస్సులో 65మంది ప్రయాణిస్తుండగా, 12 మందికి గాయాలయ్యాయి. వీరిని స్థానికులు, పోలీసులు సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం వారివారి స్వస్థలాలకు వెళ్లిపోగా 12మంది మినహా బస్సులో గాయాలైన ఇంకా కొంతమంది ప్రయివేట్ ఆసుపత్రులకు వెళ్లినట్లు సమాచారం. ఈ ప్రమాదం కారణంగా సత్తుపల్లి, కిష్టారం వైపు సుమారు 2కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

అయితే డివిజనల్ అకౌంట్ ఆఫీసర్ (డీఏవో) పరీక్ష నిమిత్తం పరీక్షలు రాసేందుకు వెళ్తున్న పలువురు అభ్యర్థులు ప్రమాదం జరిగిన బస్సులో ఉండడంతో సుమారు 22 మంది పరీక్షలకు హాజరుకాలేకపోయామని వారు తెలిపారు.


ఆయిల్ ట్యాంకర్ క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన డ్రైవర్



ప్రమాద స్థలంలో ఢీకొన్న వాహనాలు

మాతృమూర్తి పేరుతో మొక్క నాటండి : నంబూరి

సత్తుపల్లి, జూన్30: ప్రతి ఒక్కరూ తమతమ మాతృమూర్తి పేరుతో ఒక మొక్క నాటి సంరక్షించాలని బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు అన్నారు. ఆదివారం సత్తుపల్లిలో మోదీ ప్రధాని అయిన తర్వాత మొదటిసారి నిర్వహించిన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా యువత పాల్గొని వీక్షించింది. విద్యార్థులు, యువకులు, కార్యకర్తల సమక్షంలో మొక్కలను నాటి ప్రతిఒక్కరూ విధిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు తమవంతుగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయుడు రాఘవరావు, ఆచంట నాగస్వామి, రహ్మతుల్లా, సుబ్రహ్మణ్యం, నరసింహమూర్తి, శేషగిరిరావు, కార్తీక్, అశోక్, విజయ్, శివ తదితరులు పాల్గొన్నారు.


మొక్క నాటుతున్న నంబూరి రామలింగేశ్వరరావు

మావోయిస్టులకు వ్యతిరేకంగా కరపత్రాలు

ములకలపల్లి, జూన్ 30 : మండలంలో కంపగూడెం క్రాస్ రోడ్డు పాత గంగార, కొత్తగంగారం మూకమామిడి క్రాస్ రోడ్డు వద్ద మావోయిస్టులకు వ్యతిరేకంగా కరపత్రాలు వెలిశాయి. మావోయిస్టుల అరాచకాలకు అమాయకపు ప్రజలు బలవుతున్నారని వారు కరపత్రాల్లో పేర్కొన్నారు.



ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ఖమ్మం
ఖమ్మం, పాలేరు, మధిర, వైరా, సత్తుపల్లి
8
సోమవారం 1 జూలై 2024

పాలకులపై కార్మికులు పోరాడాలి: ఐఎఫ్‌టీయూ

సత్తుపల్లిరూరల్, జూన్30: ఎన్నో పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేస్తున్న పాలకులపై కార్మిక లోకం పోరాడాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) జిల్లా అధ్యక్షుడు ఏ.వెంకన్న పిలుపునిచ్చారు. మండలంలోని రుద్రాక్షపల్లిలో ఆదివారం నిర్వహించిన సంఘ 5వ మహాసభలో ఆయన ప్రసంగిస్తూ సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికవర్గాన్ని పెట్టుబడిదారి వర్గాలకు, పరిశ్రమల యాజమాన్యాలకు కట్టుబానిసలుగా మార్చేందుకు పోరాటాలు చేయకుండా నిరోధించేందుకే పాలకులు కుట్రలు పన్నుతున్నారన్నారు. అనంతరం ఏరియా నూతన కమిటీని ఎన్నుకోగా అధ్యక్ష, కార్యదర్శులుగా ధరావత్ కృష్ణ, అమర్లపూడి శరత్, ఉపాధ్యక్షుడిగా చింతం కృష్ణ, సూరిబాబు, సహాయ కార్యదర్శిగా బొద్దా వెంకటేశ్వరరావు, ధరావత్ వెంకటేశ్వరరావు, కోశాధికారిగా రాముతో పాటు మరో ఐదుగురు సభ్యులు నియమితులయ్యారు. కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు నాగిరెడ్డి, దుర్గారెడ్డి, వెంకటేష్, వెంకటేశ్వరరావు, శ్రీను, రాజా తదితరులు పాల్గొన్నారు.

బోర్డు గ్రౌండ్ ఫ్లోర్‌లో.. అధికారులు మొదటిఫ్లోర్‌లో..

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- కార్పొరేషన్ కార్యాలయంలో రెవెన్యూ విభాగం తీరిది



రెవెన్యూ విభాగం గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఉన్నట్లు చూపిస్తున్న బోర్డు

ఖమ్మంకార్పొరేషన్, జూన్ 30: నగరపాలకసంస్థ కార్యాలయంలో రెవెన్యూ విభాగం ఎక్కడ ఉన్నదో తెలియక కార్యాలయానికి వచ్చే ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. గతంలో గ్రౌండ్‌ఫ్లోర్‌లో రెవెన్యూ అధికారి (ఆర్‌వో) ఛాంబర్ పక్కనే రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు (ఆర్‌ఐ) గది ఉండేది. అక్కడే ఆర్‌ఐలు అందుబాటులో ఉండేవారు. కంప్యూటర్ ఆపరేటర్ కూడా ఉండేవారు. ప్రజలు ఎక్కువగా రెవెన్యూ పనుల మీదనే నగరపాలకసంస్థ కార్యాలయానికి వస్తుంటారు. అందుకే నగరపాలకసంస్థ కార్యాలయంలో రెవెన్యూ మేళాలు సైతం నిర్వహిస్తున్నారు. కాగా ఆర్‌వో రూమ్, బిల్ కలెక్టర్ల రూములు గ్రౌండ్‌ఫ్లోర్‌లోనే ఉంచి, ఆర్‌ఐలకు మొదటిఫ్లోర్‌లో ఒక మూలగా గదులు ఇచ్చారు. కంప్యూటర్ ఆపరేటర్‌కు సైతం మొదటిఫ్లోర్‌లోనే గది కేటాయించారు. నగరపాలకసంస్థ కార్యాలయానికి వచ్చిన వారికి రెవెన్యూ విభాగం గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఉందని బోర్డు ఉండటంతో ఆర్‌ఐల కోసం వెతుకుతున్నారు.

ఒకేచోట రెవెన్యూ విభాగం లేకపోవటంతో...

ఒకేచోట రెవెన్యూ విభాగం లేకపోవటంతో గందరగోళం నెలకొంది. రెవెన్యూ విభాగంలో ఉన్న ఆర్‌ఐలను వేరే విభాగాలకు మార్చారు. కొత్తగా బాధ్యతలు కేటాయించిన ఆర్‌ఐలకు మొదటిఫ్లోర్‌లో మూలన గదులు కేటాయించారు. వారు ఎక్కడ ఉంటారో వెతుక్కునే పరిస్థితి కల్పించారు. డ్రాయింగ్‌బ్రాంచ్ విభాగం, మేనేజర్, అకౌంటింగ్ విభాగం, బిల్‌కలెక్టర్‌కు ఆర్‌ఐలుగా బాధ్యతలు అప్పగించారు. అయితే వారికి మాత్రం గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఉన్న ఆర్‌వో రూమ్ పక్కన గదులు కేటాయించలేదు. గ్రౌండ్‌ఫ్లోర్‌లో గతంలో ఆర్‌ఐలకు కేటాయించిన గదిని మెప్మాకు చెందిన ఒక అధికారికి ఇచ్చారు. వాస్తవంగా మెప్మాకు కార్యాలయంలోని రెండో అంతస్తులో ఛాంబర్ కేటాయించారు. సదరు అధికారికి అక్కడే గది ఇవ్వకుండా ఆర్‌ఐల రూమ్ కేటాయించారు. దీంతో ఆర్‌ఐలకు మొదటిఫ్లోర్‌లో ఒక మూలగా గదులు కేటాయించారు. ఇంటినెంబర్లు, ఇతరత్రా పనులకోసం వచ్చినవారు ఆర్‌ఐలు ఎక్కడ ఉంటారో తెలియక గందరగోళానికి గురవుతున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ విభాగం మొత్తాన్ని ఒకేచోట ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.

‘హద్దు’ దాటుతున్న ఆటోలు

- యథేచ్ఛగా బస్టాండ్‌లోకి ప్రవేశం
- తెలిసినా పట్టించుకోని ఆర్టీసీ అధికారులు


బస్టాండ్ లోపల ఆటోలు

ఖమ్మం ఖానాపురంహవేలి జూన్ 30: ఖమ్మం నూతన బస్టాండ్, సిటి బస్టాండ్‌లలోకి ఆటోలు నేరుగా బస్సుల ప్లాట్ ఫామ్స్ వరకు వచ్చి బస్సులు ఎక్కే ప్రయాణికులను ఆటోలలో తీసుకెళ్తున్నారు. దీంతో ఆర్టీసీ సిటి బస్సులకు వచ్చే ఆదాయం తగ్గుతుండటంతో పాటు ప్రయాణికులు ఆటోలనే ఆశ్రయించేందుకు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తుంది. ఇంత జరుగుతున్నా ఆర్టీసీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవటంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నగరంలోని సిటి బస్టాండ్ ప్రారంభమైన నాటి నుంచి ఆ ప్రాంతాల్లోని ఆటోలు బస్టాండ్ ఆవరణలోకి వచ్చి మరీ ప్రయాణికులను ఎక్కించుకుటున్నా విధుల్లో ఉన్న ఆర్టీసీ సిబ్బంది ఆటోలపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఉంటున్నారనే వాదనలు వినపడుతున్నాయి. ప్రస్తుతం నగరంలో సిటి బస్సులు ప్రయాణికులకు సరిపడకుండా ఉండటం ఎక్కువ మంది ప్రయణికులు ఆటోలను ఆశ్రయిస్తున్నారు. గతంలో నగరంలో లోకల్ బస్సులు అందుబాటులో ఉండగా ప్రస్తుతం రెండే బస్సులు అందుబాటులో ఉన్నాయి. దీంతో ప్రయాణికులు ఆటోలను ఆశ్రయిస్తున్నారు. సిటి బస్టాండ్‌లో బస్సులు వచ్చే ప్రాంతం, వెళ్లే ప్రాంతాల్లో ఆటోలు అధికంగా రోడ్‌పై ఉండటంతో బస్సులు వచ్చేందుకు, వెళ్లేందుకు డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు పలువురు డ్రైవర్లు వాపోతున్నారు. బస్సులు వళ్లే వెనుకు ప్రాంతాల్లో ఒకవైపు ఆటోలు, మరోవైపు పండ్లు పెట్టి ఇటు బస్సులకు. నడిసి వెళ్లే ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురైతున్నారని విమర్శలు వినపడుతున్నాయి. నూతన బస్టాండ్‌లో బస్సులు బస్టాండ్‌లోకి వచ్చే ప్రాంతంలో, వెళ్ళే ప్రాంతాల్లో ఆటోలు అడ్డు పెట్టి మరీ ప్రయాణికులను ఎక్కించుకుంటున్నా అధికారులు మాకేం సంబందంలేనట్లే వ్యవహరిస్తున్నారనే వాదనలు వినపడుతున్నాయి. బస్టాండ్‌లలో ఆటోలకు ప్రత్యేకంగా ఒక ప్రాంతాన్ని కేటాయించాలని లేక పోతే రానున్న రోజుల్లో ప్రయాణికులు బస్సులు ఎక్కటం మానేసి ఆటోలనే ప్రయాణాలు కొనసాగించేందుకు అవకాశాలు ఉన్నాయనే వాదనలు వినపడుతున్నాయి. బస్టాండ్ ప్రాంతాల్లో ఆటోలలో రాత్రి పూట ప్రయాణికులను అధికంగా డబ్బులు వసూల్‌చుస్తున్నారే వాదనలు వినబడుతున్నాయి. ఎవరైన ప్రయాణికులు ఇంతెందుకు ఇవ్వాలలని ప్రశ్నిస్తే వారిపై తీవ్ర పదజాలంతో విరుచుపడుతున్నారని పలువురు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఆటోల కిరాయిని బస్టాండ్ అడ్డాలలో తప్పని సరిగా బోర్డులపై ప్రదర్శించే విదంగా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

మతోన్మాదం ప్రమాదకరం: సీపీఎం

ఖమ్మం రూరల్, జూన్ 30: మతోన్మాదం చాలా ప్రమాదకరమని ఖమ్మం జిల్లా సీపీఎం విద్యా విభాగం సబ్ కమిటీ సభ్యులు బోడపట్ల రవీందర్ అన్నారు. ఖమ్మం నగరంలోని మంచికంటి హాల్లో జరుగుతున్న ఖమ్మం రూరల్ మండల సీపీఎం శిక్షణ తరగతులు రెండవ రోజు మండల కార్యదర్శి నండ్రప్రసాద్ అధ్యక్షతన ఆదివారం జరిగాయి. మతోన్మాదం అనే అంశంపై మొదటి క్లాస్‌ను బాడపట్ల రవీందర్ బోధించారు. దేశంలో మతోన్మాదం పెరిగిపోయిందని ఇది చాలా ప్రమాధమన్నారు. పార్టీ నిర్మాణం పద్ధతులు అనే అంశంపై ఐద్వా రాష్ట్ర నాయకురాలు బుగ్గవీటి సరళ బోధించారు. కమ్యూనిస్టు కార్యకర్తలు నిత్య విద్యార్థుల్లా ఉండాలని, నిరంతరం అధ్యయనం చేయాలని తెలిపారు.కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు బత్తినేని వెంకటేశ్వరరావు, సిద్దినేని కోటయ్య, నాయకులు ఉరడీ సుదర్శన్‌రెడ్డి, పి.మోహన్‌రావు, పి.సంగయ్య, పెండ్యాల సుమతి, నందిగామ కృష్ణ, పొన్నం వెంకటరమణ, ఏటుకూరి ప్రసాదరావు, పల్లె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు మంత్రి తుమ్మల పరామర్శ


ఖమ్మం, సత్తుపల్లిలో నివాళులర్పిస్తున్న మంత్రి తుమ్మల

ఖమ్మం సంక్షేమ విభాగం, జూన్ 30: ఖమ్మం త్రీ టౌన్ లారీ ఓనర్ అసోసియేషన్ అధ్యక్షుడు దొంతరబోయిన భద్రం మాతృమూర్తి తిరుపతమ్మ ఇటీవల కన్నుమూశారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం భద్రం నివాసానికి వెళ్లి తిరుపతమ్మ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు.

మాజీ కార్పొరేటర్ నీలం కృష్ణ మనవరాలు, మనవడు వస్త్ర అలంకరణ వేడుకల్లో మంత్రి తుమ్మల పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. మేయర్ నీరజ, నాయకులు కమర్తపు మురళి, తుపాకుల ఎలగొండ స్వామి, కొప్పెర ఉపేందర్ పాల్గొన్నారు.

పువ్వాళ్ల కుటుంబానికి..

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి మండలం కాకర్లపల్లికి చెందిన పువ్వాళ్ల సంపూర్ణమ్మ ఇటీవల మృతిచెందిన ఆదివారం నిర్వహించిన ఆమె దశదిన కర్మలో రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. స్వరాజ్యమ్మ చిత్రపటం వద్ద పూలుజల్లి నివాళులర్పించారు. పువ్వాళ్ల కుటుంబానికి సంతాపం తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌తో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం


చెక్కు అందజేస్తున్న భట్టి విక్రమార్క

మధిరరూరల్, జూన్ 30: మధిర మండలం మర్లపాడు గ్రామంలో కల్యాణలక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా పంపిణీ చేశారు. మర్లపాడులో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన భట్టి విక్రమార్క పలువురు లబ్ధిదారులకు ఈ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీపీ మెండెం లలిత, మాజీ జడ్పీటీసీ సూరంశెట్టి నాగభూషణం పాల్గొన్నారు.

క్రికెట్ అభిమానుల బైక్ ర్యాలీ

చింతకాని/కల్లూరు, జూన్ 30: 17 సంవత్సరాల అనంతరం టీ20 ప్రపంచ కప్‌ను భారత్ సాధించడంతో లచ్చగూడెం గ్రామంలో క్రికెట్ అభిమానులు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా జై భారత్ నినాదాలు చేస్తూ గ్రామ ముఖ్య కూడళ్లలో టపాసులు కాలుస్తూ తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. కార్యక్రమంలో యువకులు షేక్ సైదులు, చెరుకూరి వెంకట్‌రావు, గురిజాల వినయ్, మేకపోతుల నాగేశ్వరావు, అమర్లపూడి అప్పారావు, మొండ్రు ఉపేందర్, హుస్సేన్ తదితరలు పాల్గొన్నారు.

కల్లూరు, జూన్ 30 భారత జట్టు టి-20 వరల్డ్‌కప్ విజేతగా నిలవడంతో చెన్నూరులో ఆదివారం క్రికెట్ క్రీడాకారులు, అభిమానులు బాణాసంచాలు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉపాధ్యాయుడు దంతాల సుధాకర్ రూపొందించిన టి- 20 వరల్డ్ కప్ నమూనాతో ర్యాలీ నిర్వహించారు.

దేశాన్ని దెబ్బ తీస్తున్న మోదీ ఆర్థిక విధానాలు

- సీపీఎం రాజకీయ శిక్షణ తరగతిలో రమేశ్

ఖమ్మం సంక్షేమ విభాగం, జూన్ 30: కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మోదీ ప్రభుత్వం తీసుకున్న ఆర్థిక విధానాలతోనే దేశంలో అధిక ధరలకు కారణమని, దేశాన్ని ఆర్థికంగా అన్ని రంగాల్లో మోది విధానాలతో దెబ్బ తీస్తున్నారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేశ్ పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన రెండో రోజు రాజకీయ శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ బ్యాంకు ససంస్కరణలను వేగంగా మోది ప్రభుత్వం అమలు చేస్తొందన్నారని ఆరోపించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఇతర వస్తువులు ధరలను విపరీతంగా బీజేపీ పరిపాలనలో పెరిగాయని విమర్శించారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలను అమలు చేసేందుకు బీజేపీ ప్రభుత్వం అవకాశం ఉన్న ప్రతీసారి ముందుకు వెళ్తుందన్నారు. ఈ క్రమంలోనే మైనార్టీలపై దాడులు పెరుగుతున్నాయన్నారు. నాయకులు వై విక్రమ్, బోడపట్ల సుదర్శన్, నర్రా రమేశ్, వీరబాబు పాల్గొన్నారు.

దోపిడి వర్గాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలి

- రవన్న ట్రస్ట్ కోశాధికారి రామారావు పిలుపు

ఖమ్మం సంక్షేమ విభాగం, జూన్ 30: దేశంలో భూస్వాములు, పెట్టుబడుదారులకు వ్యతిరేకంగా కార్మికులు పోరాడాలని రవన్న ట్రస్ట్ కోశాధికారి ఏ రామారావు పేర్కొన్నారు. ఆదివారం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ స్టడీ సర్కిల్‌లో రామావు ప్రజలు-వైరుద్యాలు అంశంపై ప్రసంగించారు. వైరుద్యాలు పరిష్కారం కోసం ఎలాంటి కర్తవ్యాలు తీసుకోవాలో ఆయన వివరించారు. భారతదేశంలో భూస్వాములు పెట్టుబడిదారులు సామ్రాజ్యవాదులు కలిసి దేశ సంపదను కొల్లగోడుతున్నారని అదుకు దళారీ పాలకులు వారికి అన్ని రకాలుగా సహకరిస్తున్నారని వివరించారు. ప్రజా ఉద్యమాలు నిర్మించటంలో కమ్యూనిస్టు పాత్ర ముందుండాలని పిలుపునిచ్చారు. స్టడీ సర్కిల్ కన్వీనర్ రాయల రవికుమార్, సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సీవై పుల్లయ్య, ఆవుల అశోక్, ఝాన్సీ, సురేశ్, వెంకటేష్, రవీందర్, లక్ష్మణ్, లక్ష్మీ, సత్తార్, వెంకట్, కృష్ణ పాల్గొన్నారు.

ఎన్డీ నాయకురాలికి ఘననివాళులు

తిరుమలాయపాలెం, జూన్30: తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన సీపీఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ నాయకురాలు ఆళ్ల పుల్లమ్మకు వివిధ పార్టీల నేతలు ఆదివారం నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను వివిధ పార్టీల నేతలు పరామర్శించారు.మద్దినేని స్వర్ణకుమారి కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ, ఎంపీపీ మంగిలాల్, కొండబాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వైద్య శిబిరం విజయవంతం

ఖమ్మంసాంస్కృతికం, జూన్ 30: విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భజరంగ్‌దళ్, మాస్టర్ ఈకే ఆధ్యాత్మిక సేవా సంస్థల సహకారంతో ఆదివారం ఖమ్మం పాత బస్టాండ్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతం అయ్యింది. గ్రామీణ ప్రాంతాల నుంచి ఖమ్మం వచ్చేపోయే ప్రయాణికులు వైద్యశిబిరంలో పలు పరీక్షలు చేయించుకున్నారు. బీపీ, థైరాయిడ్, షుగర్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు బోనాల రామకృష్ణ, కార్యదర్శి బొడ్డు కృష్ణ టీవీ రాజు, పసుమర్తి శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమరయ్య జీవితం ఆదర్శం

తిరుమలాయపాలెం, జూన్30: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అసువులు బాసిన దొడ్డి కొమరయ్య జీవితం ఆదర్శమని సీపీఐఎంఎల్ న్యూడెమొక్రసీ జిలాల కార్యదర్శి ఎం.రాజేంద్రప్రసాద్ కోరారుఆదివారం మండలంలోని బచ్చోడులో ఆపార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ కొమరయ్య తెలంగాణ రైతాంగ సాఇయుధ పోరాటంలో దొరలను, భూస్వాములను గడగడలాడించి ప్రజల తరును అనేక ఉద్యమాలు చేపట్టారని అన్నారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, వీరస్వామి, శ్రీను, బిక్షం, రామకృష్ణ, ఉప్పయ్య, వీరయ్య పాల్గొన్నారు.

పంటలకు ప్రాణం పోసిన వర్షం

- చిరుజల్లులతో చిగురిస్తున్నరైతన్నఆశలు

కారేపల్లి జూన్ 30: రైతులు సాగుచేసిన పత్తి, మిర్చి నారుమళ్లను జూన్‌నెల మొదటివారంలో విత్తుకున్నారు. వ్యవసాయపనులు మొదలుపెట్టి విత్తనాలు విత్తుకున్న తరువాత వర్షాలుపడకపోవడంతో వర్షాలకోసం ఆకాశంవైపు ఎదురుచుస్తున్నారు. అయితే రెండుమూడురోజులుగా కురుస్తున్న అడపదడపా వర్షాల జల్లులతో రైతులు విత్తుకున్న విత్తనాలు మొలకెత్తుతున్నాయి.

తిరుమలాయపాలెం: శనివారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది. ఈ వర్షం పంటలకు ఎంతో మేలు చేసింది. ఇటీవల కురిసిన అడపాదడపా చిరుజల్లులకు రైతులు పత్తి విత్తనాలు నాటారు. వరుణుడు ముఖంచాటేయడంతో విత్తనలు మొలకెత్తలేదు.దీంతో వర్షం కోసం రైతులు ఎదురుచూస్తన్నారు. ఈనేపథ్యంలో శనివారం నుంచి ఆదివారం వరకు కురిసిన వర్షంతో పంటలకు జీవం పోసింది. రైతులు నాటిన పత్తి మొక్కలు ఎండిపోయే దశలో ఉండడంతో అకాల వర్షం రైతులకు ఎంతో మలు చేసింది. దీంతో అన్నదాతలు ఆనందం వ్యక్తంచేస్తున్నారు.

వైరాలో 34.4మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

వైరా, జూన్ 30: వైరాలో ఆదివారం 34.4మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. శనివారం సాయంత్రం నుంచి ఆదివారం ఉదయం వరకు వర్షపాతాన్ని నమోదు చేశారు. ఇంత వర్షం కురిసినప్పటికీ వైరా రిజర్వాయర్ నీటిమట్టం ఏమాత్రం పెరగలేదు. 18.3అడుగుల నీటిమట్టానికిగానూ ప్రస్తుతం 5.10అడుగులకే పరిమితమై ఉంది.

ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడిగా సైదులు

బోనకల్, జూన్ 30: ఎంఆర్‌పీఎస్ మండల నూతన అధ్యక్షుడిగా తోటపల్లి చిన సైదులు ఎన్నికయ్యారు. బోనకల్‌లో ఆదివారం జరిగిన ఎంఆర్‌పీఎస్ సమావేశంలో కొత్త మండల కమిటీని ఎన్నుకున్నారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలక నాగరాజు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల కోసం అంకితభావంతో పని చేసే లక్ష్యంతో నూతన మండల కమిటీ పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు మర్రికంటి గంగాదర్, తాళ్లూరి ప్రకాశం, పాటిబండ్ల నవీన్, కోట హన్మంతరావు, తాటికొండ వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

ఏబీసీడీ వర్గీకరణను నిలిపివేయాలి

ఖమ్మంచర్చికాంపౌండ్, జూన్ 30: సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ఏబీసీడీల వర్గీకరణను నిలిపివేయాలని మాలమహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కొట్టె సుధాకర్, ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణకోసం మాలమహానాడు ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. మాలలకు అన్యాయంజరిగితే ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. మాలమహానాడు ముఖ్యకార్యకర్తల సమావేశంను విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా జాతీయ సంఖ్యాకశాస్త్ర దినోత్సవం

ఖమ్మం రూరల్ జూన్ 30: మండలంలోని కోదాడ క్రాస్‌రోడ్డు వద్దగల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ సంఖ్యాకశాస్త్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కాంట్రిబ్యూషన్ ఆఫ్ ది ఇండియన్ స్టాటిస్టిక్స్ అనే అంశాన్ని ఆన్‌లైన్ ద్వారా నిర్వహించారు. ఈ వెబ్‌నార్‌కు ముఖ్య అతిథిగా సతీష్‌కుమార్ స్టాటిస్టిక్స్ యూనివర్సిటీ ఆఫ్ కేరళ వారు పాల్గొని విద్యార్థులకు అనేక అంశాలు వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్.చంద్రబాబు, కె.రాజు, ప్రిన్సిపాల్ ఝాన్సీరాణి, ఐ.గీత, జి.స్వప్న పాల్గొన్నారు.

వైరా కుడికాల్వకు మరమ్మతులు


మరమ్మతులు చేస్తున్న ఎక్స్‌కవేటర్లు

వైరా, జూన్ 30: అధ్వానంగా ఉన్న కుడికాల్వలో ఎట్టకేలకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. వానాకాలం వ్యవసాయ సీజన్ ముంచుకొస్తున్నా అధ్వానంగా ఉన్న వైరా ప్రధాన కుడికాల్వకు మరమ్మతులు చేయని విషయమై ఇటీవల ‘ఆంధ్రజ్యోతి’ ఒక కథనాన్ని ప్రచురించింది. ఈ కాల్వకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయాలని రైతులు అనేకసార్లు నీటిపారుదలశాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఎట్టకేలకు నీటిపారుదలశాఖ అధికారులు ఈ కాల్వకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. కంపచెట్లు, చెత్తాచెదారంతో నిండి ఉన్న కాల్వను శుభ్రం చేస్తున్నారు. రెండురోజులుగా ఈ మరమ్మతులు జరుగుతున్నాయి. తాటిపూడికి సమీపంలోని 9వ కిలోమీటర్ నుంచి ఈ మరమ్మతులు ప్రారంభించారు. మొత్తం నాలుగు కిలోమీటర్లు మేర ఈ కాల్వకు తాత్కాలిక మరమ్మతులు చేయాలని భావించగా ఇప్పటికే రెండున్నర కిలోమీటర్లు కాల్వ మరమ్మతులు చేశారు. ఇంకా ఒకటిన్నర కిలోమీటర్ల కాల్వకు మరమ్మతులు చేయాల్సి ఉంది. ఇదే కాల్వ చివర్లో మరో మూడుకిలోమీటర్లు మరమ్మతులు చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. అయితే ఆదివారం ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షంతో ఈ మరమ్మతులను నిలిపివేశారు. వర్షాలు ఆగిన వెంటనే మళ్లీ మరమ్మతులు ప్రారంభించి పూర్తిచేస్తామని అధికారులు చెపుతున్నారు. నీటిపారుదలశాఖ వైరా డీఈ పి.శ్రీనివాస్, ఏఈఈలు, వర్క్ఇన్‌స్పెక్టర్లు, లస్కర్లు ఈ మరమ్మతుల పర్యవేక్షణ, వాటి నిర్వహణలో నిమగ్నమై ఉన్నారు.





‘రైతు భరోసా’ పది ఎకరాలకు కుదించాలి

- డీసీసీబీ మాజీ ఛైర్మన్ ముప్పా విజయబాబు
- రైతు భరోసాపై సొసైటీల వారీగా అభిప్రాయాల సేకరణ


మాట్లాడుతున్న ముప్పా విజయ్‌బాబు

పెనుబల్లి, జూన్ 30: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పది ఎకరాల లోపు ఉన్న వారికి రైతు భరోసా వర్తింపచేయాలని డీసీసీబీ మాజీ ఛైర్మన్, పెనుబల్లి సొసైటీ అధ్యక్షుడు ముప్పా విజయ్‌బాబు అన్నారు. ఆదివారం పెనుబల్లి రైతువేదికలో సొసైటీ పాలకవర్గ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ సన్నచిన్నకారు రైతులకు అధిక ప్రయోజనం కలిగేవిధంగా సీఎం రేవంత్‌రెడ్డి అమలుచేయనున్న రైతు భరోసా పదెకరాల్లోపు రైతులకు అందజేయాలన్నారు. కౌలురైతులను స్థానిక ఏఈవోల ద్వారా గుర్తించి సహకార సంఘాల ద్వారా ఎరువులు, విత్తనాలు సబ్సిడీపై ఇవ్వాలని, పంటలను సాగు చేసే అసలైన రైతులకే పంట సాయం అందజేయాలన్నారు. సమావేశంలో డీసీవో నాయక్, సొసైటీ వైస్‌ఛైర్మన్ గాయం బాలరాజు, డైరెక్టర్లు బొర్రా వెంకటేశ్వర్లు, మాలోతు రాధాకృష్ణ, జడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, పలుగ్రామాల రైతులు, సొసైటీ సీఈవో చెన్నారావు, సిబ్బంది పాల్గొన్నారు.

మూడు సొసైటీల్లో మహాజన సభలు

తల్లాడ జూన్ 30: రైతుభరోసా విధివిధానాల గురించి రైతుల అభిప్రాయ సేకరణ కోసం ఆదివారం తల్లాడ మండలంలోని మూడు సొసైటీల్లో మహాజన సభలు నిర్వహించారు. మండలంలోని గంగదేవిపాడు, కుర్నవల్లి, కలకొడిమ సొసైటీ కార్యాలయాల్లో మహాజన సభలు జరిగాయి. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పదెకరాల్లోపు సాగుచేసే రైతులు, కౌలురైతులకు రైతు భరోసా సాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో సొసైటీల ఛైర్మన్లు తూము వీరభద్రరావు, అయిలూరి ప్రదీప్‌రెడ్డి, డీఆర్ ఏవో వాల్యానాయక్, అసిస్టెంట్ రిజిస్ట్రార్లు మౌలానా, సందీప్, సీఈవోలు సరికొండ రాకేష్, ఒగ్గు నర్సింహారెడ్డి, రామ్‌కీరాజు, ఏఈవోలు నాగేశ్వరరావు, త్రివేణి, నరేష్, సొసైటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

కౌలు రైతులకు పెట్టుబడి సహాయం అందించాలి

చింతకాని: కౌలు రైతులకు పెట్టుబడి సహాయం అందించాలని కౌలు రైతులు కోరారు. అదివారం మండల పరిధిలోని చింతకాని, నాగులవంచ సొసైటీల ఆధ్వర్యంలో రైతులకు పెట్టుబడి సహాయం పథకంపై రైతుల సూచనలు, సలహాల కొరకు ప్రత్యేక మహాజనసభ ఏర్పాటు చేశారు. సందర్భంగా పెట్టుబడి సహాయం అమలుపై రైతుల నుండి సలహాలు తీసుకున్నారు. కార్యక్రమంలో డీఏవో విజయనిర్మల, ఏడీఏ కొంగర వెంకటేశ్వర్లు, సొసైటీ ఛైర్మన్లు కొండపల్లి శేఖర్‌రెడ్డి, నల్లమోతు శేషగిరిరావు, ఏవో పల్లెల నాగయ్య, సీఈవోలు శ్రీనివాసరావు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రైతు భరోసాలో పలు రైతులు సూచనలు

కల్లూరు, జూన్ 30 రైతాంగానికి అన్ని విధాలుగా మేలు జరిగేలా స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని మండల పరిధిలోని కల్లూరు, చిన్నకోరుకొండి గ్రామాల సొసైటీల పరిధిలో ఆదివారం ఏర్పాటైన రైతుభరోసా సభలలో పలువురు రైతులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఆయా సొసైటీల ఛైర్మన్లు బోబోలు లక్ష్మణరావు, చావ వెంకటేశ్వరరావులు మహాజన సభలకు అధ్యక్షత వహించారు. ప్రభుత్వం తరుపున రైతు భరోసాపై అధికారులు పలు సలహాలు సూచనలు రైతుల నుంచి సేకరించారు. ఆయా సొసైటీల సభలలో సహకార సంఘాల జిల్లా సబ్ రిజిస్ట్రార్ నీరజ, డిప్యూటి రిజిస్ట్రార్ వాల్యానాయక్, సీఈఓలు వేలాద్రి, బీరవల్లి శ్రీనువాసరావు, రైతులు జాస్తి శ్రీనువాసరావు, కర్నాటి సాంబశివరెడ్డి, మాజీ సర్పంచులు గంగవరపు వెంకటేశ్వరరావు, రావి సూర్యనారాయణ, నందిగం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన రైతులందరికి రైతుభరోసా ఇవ్వాలి

ఏన్కూరు: అర్హులైన రైతులందరికి రైతుబంధు ఇవ్వాలని సహకార సంఘ ప్రత్యేక మహాజన సభ సమావేశంలో రైతులు కోరారు. ఆదివారం గార్లొడ్డు ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో సొసైటీ ఛైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన ప్రత్యేక మహాజన సభ సమావేశం జరిగింది. వ్యవసాయభూమి ఉండి సాగుచేస్తూ పట్టాలు లేని రైతులకు ఈపకం వర్తింపచేయాలని కొంతమందితరైతులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కో ఆపరేటివ్ విభాగం అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీదేవి, సీనియర్ ఇన్స్‌పెక్టర్లు శంకర్, కళ్యాణి, సొసైటీ ఛైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, వైస్‌ఛైర్మన్ రేగళ్ల తిరుమలరావు, ఏవోనరసింహారావు, సొసైటీ సెక్రటరీ నాగలక్ష్మి, సొసైటీ డైరెక్టర్లు, రైతులు , సిబ్బంది పాల్గొన్నారు.

